بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
Qadian

www.akhbarbadr.in

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి: **10**
సంచిక : **24-25**
వార్షిక చందా 600/-రూ॥

**12-19 జూన్ 2025 క్రీ, శ. 12-19 ఎహ్సాన్ 1404 హి, శ.**
**15-22 జుల్ హజ్జ 1446 హి,ఖ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

ہُوَ الَّذِیۡ جَعَلَ لَکُمُ الَّیۡلَ
لِتَسۡکُنُوۡا فِیۡہِ وَالنَّہَارَ مُبۡصِرًا ؕ
اِنَّ فِیۡ ذٰلِکَ لَاٰیٰتٍ لِّقَوۡمٍ یَّسۡمَعُوۡنَ

(سورۃ یونس، آیت 68)

**అనువాదం:** మీరు విశ్రాంతి పొందుటకు రాత్రిని చేసినవాడే అతడు. పగులును ప్రకాశింప జేయునట్టిది చేసెను. (మాటలు) విను వారి కొరకు దీనిలో నిశ్చయముగా వలు సంకేతములు ఉన్నవి.

**(యూనూస్: 68)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్ గారికి ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చుగాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాకా! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## నేటి కాలంలో ఇస్లాంపై చేయునటి ఆరోపణలను దూరం చేయడం ప్రతి ఒక్క ముసల్మానుడి కనీస బాధ్యత.

### హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

మరల ఇలా తెలిపారు: " ఇంకా మన వ్యతిరేకులలో నుండి అనేక మంది మన జమాఅత్‌లో చేరిపోవలసినట్లుగా నిర్ణయించబడింది. వారు వ్యతిరేకిస్తున్నారు. కాని దేవదూతలు మాత్రం వారిని చూసి చివరికి మీరు కూడ ఈ జమాఅత్‌లోనే చేరిపోవలసి ఉన్నది అని నవ్వుకుంటున్నారు. వారు మన గొప్ప సమాజికులు ఒక రోజు తప్పకుండా వారు కూడ మనలో కలిసిపోతారు. "

నేటి కాలంలో ఇస్లాంపై చేయునటి ఆరోపణలను దూరం చేయడం ప్రతి ఒక్క ముసల్మానుడి కనీస బాధ్యత. ఈ ఆరోపణలను దూరం చేయుటకు ప్రతి ఒక్కరు ముందుకు రావడమే నేటి కాలపు గొప్ప ఆరాధనగా భావించబడును. నేడు ఇస్లాంకు చెడును, అవహేళనలను ఆపాదిస్తున్నారు. కావున తమ ఉపన్యాసాలు, రచనలు అదే విధముగా తమ తెలివి తేటల ద్వారా వాటిని ఈ ప్రపంచం నుండి దూరం చేయుటకు స్వచ్ఛతతో ప్రయత్నించవలెను. ఒకవేళ ఎవరికైన ఈ ప్రపంచంలోనే భోగభాగ్యాలు లభించినచో ఏం ప్రయోజనం?. ఒకవేళ ఈ ప్రపంచంలోనే ప్రతిఫలమును పొందినచో ఏమి సాదించినట్లు?. పరలోక పుణ్యమును కూడ సంపాదించుకోండి. దానికి పరిది అంటూ ఏమి ఉండదు. ఏ విధముగానైతే దేవునికి తన దైవత్వం పట్ల ఉత్సాహం ఉన్నదో అదే విధముగా ప్రతి ఒక్కరికి కూడ దేవుని దైవత్వం, ఏకత్వంపై ఉత్సాహం ఉండాలి. ఆలోచించి చూడండి. మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వంటి అమాయకుడు ఈ ప్రపంచంలో మరెక్కడ లభించును. వారికి ఆపాదించని చెడు, దూషణలు, అబంధాలు లేనేలేవు. ముసల్మానులు ఏమి పట్టనట్లు కూర్చునే సమయమేనా ఇది?. ఒకవేళ నేడు ఎవరో ఒకరు వాటిని ఖండించుటకు నిలబడనిచో సత్య నిదర్శనమును చూపుతూ అసత్యుల నోటిని మూయించనిచో అవిశ్వాసులు మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై అపనిందలను మోపడాన్ని, ప్రజలను మార్గభ్రష్టులను చేయడాన్ని సమంజసంగానే భావిస్తారు. అలాంటి వారు తప్పకుండా ప్రశ్నించబడుతారు అనే విషయాన్ని కూడ గుర్తుంచుకోండి. కావున మీకు ఉన్నటు వంటి విజ్ఞానం, అవగాహనలను ఈ మార్గంలో ఖర్చు చేయండి. ప్రజలను ఈ క్లిష్ట పరిస్థితుల నుండి కాపాడండి. హదీస్ ద్వారా తెలియునదేమనగా ఒకవేళ మీరు దజ్జాల్‌ను చంపకున్నాకూడ అది ఒక రోజు తానుగానే చచ్చును. .....13వ శతాబ్ధం నుండి ఈ సంక్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయి. వాటిని రూపుమాపు సమయం సమీపించినది. కావున ప్రతి ఒక్కరు తమకు సాధ్యమైనంత మేరకు ప్రయత్నించగలరు. తేజస్సును, ప్రకాశమును ప్రజలకు చూపించుము.

## ఖుర్ఆన్ బోధనలను ప్రపంచీకులందరి వరకు తప్పకుండా చేరవేయవలెను. ఎందుకనగా ఇది ప్రపంచీకులందరి కోసం అవతరించబడింది.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు అన్నహల్ అధ్యాయపు 44వ సూక్తి **బిల్ బయ్యినాతి వజ్జుబురిన్. వ అన్‌జల్‌నా ఇలైక జ్జిక్‌ర లి తుబయ్యిన లిన్నాసి మా నుజ్జిల ఇలైహిం వ లఅల్లహుం యతఫక్కరూన్** ను విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు:

లి తుబయ్యిన లిన్నాసి మా నుజ్జిల ఇలైహిం - లితుబయ్యిన లో ఉన్నటు వంటి లాం అనబడే అక్షరం లాం తాలీల్ అవ్వచ్చును లేదా లాం ఆఖిబత్ కూడ కావచ్చును. లాం తాలీల్ అయినచో దాని అర్థం ఈ విధముగా ఉంటుంది. మేము మీపై ఇతర గ్రంథాల కన్న గొప్ప విశిష్టతలు ఉన్నటు వంటి గ్రంథాన్ని అవతరింపజేశాము. తద్వారా ప్రపంచ ప్రజలందరి కోసం అవతరించబడిన బోధనలను వారికి వినిపించెదవు. అనగా నీపై అవతరించబడిన బోధనలు అన్నింటి కన్న గొప్పగా ఉండడానికి గల కారణం అల్లాహ్ తాలా ఆ బోధనలను ఒక ప్రత్యేక జాతి కోసం లేదా ప్రత్యేక కాలపు ప్రజల కోసం అవతరింపజేయలేదు. ప్రజలందరి కోసం అవతరింపజేశాడు. వారు ఏ జాతికి చెందిన వారైనను, ఏ కాలానికి చెందిన వారైనను. అందరికి వర్తించును. అదే విధముగా లాం ఆఖిబత్ అయినచో దాని భావం ఈ విధముగా ఉంటుంది. నీపై అత్యున్నతమైన గొప్ప గ్రంథాన్ని అవతరింపజేస్తున్నాము కావున నీవు ఆ బోధనలను ఎలా దాచి పెట్టగలవు?. ఇంత గొప్ప వైభవోపేతమైన గ్రంథాన్ని నీవు ప్రపంచీకులందరిని ఆ గ్రంథం వైపు ఆహ్వానిస్తావనే అవతరింపజేయడం జరిగింది. ఇంత గొప్ప గ్రంథం అవతరించిన తరువాత ఆ వ్యక్తి ఎలా మౌనంగా ఉండగలడు.

నుజ్జిల ఇలైహిం అని తెల్పుచూ అవిశ్వాసులలో ఉన్నటు వంటి ప్రేమాభిమానాలను రెచ్చగొట్టడం జరిగింది. అనగా ఈ గ్రంథం నీపైనే అవతరించినప్పటికి దీని నుండి ప్రపంచీకులందరు ప్రయోజనాన్ని పొందుతారు. అందుకే ఈ అవతరణ ప్రపంచీకులందరికి వర్తిస్తుంది.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

■ హజ్రత్ అనస్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఏ ముసల్మానుడైన ఏదైన మొక్కను నాటి నప్పుడు లేదా వ్యవసాయం చేసినప్పుడు వాటి (పొలాలు మరియు పండ్ల చెట్ల) నుండి పశుపక్షాదులు గాని లేక మానవులు గాని తిన్నచో అట్టి ముసల్మాను వ్యక్తికి దాని వలన పుణ్య ఫలము లభిస్తుంది."

■ హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఎవరైతే వ్యవసాయం మరియు పశువుల కావల కోసం కాకుండా తన ఇష్టంమేరకు కుక్కను పెంచుకుంటారో, అట్టి వారి పుణ్యం ప్రతి రోజు ఒక కీరదోస కాయంత తగ్గుతు పోతుంది. "

■ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఎవరైతే వ్యవసాయం మరియు మేకల కాపల కోసం కాకుండా కుక్కను పెంచుకుంటారో ప్రతి రోజు వారి పుణ్య ఫలములో నుండి ఒక కీరదోసకాయ ఫలము తగ్గిపోతుంది.

■ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఇలా ఉల్లేఖించారు: హుజూర్ (స) నమాజ్ సల్పుచున్న సమయంలో నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంను తెలుపే వాడిని, అందుకు హుజూర్ (స) నాకు సమాధానం కూడ ఇచ్చేవారు. కాని మేము ఎబిసీనియా ప్రస్థానం నుండి తిరిగి వచ్చిన తరువాత మరల నేను హుజూర్ (స) నమాజ్‌లో ఉండగా సలాంను తెలుపగా, ఈ సారి హుజూర్ (స) సమాధానం ఇవ్వలేదు. కాని (తరువాత) " నమాజ్ కూడ భక్తి శ్రద్ధలతో కూడినది" అని అన్నారు.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు.....**

**ఓ ఇబ్నే ఔఫ్! ఈ పతాకమును తీసుకొనుము. మీరందరు దైవ మార్గంలో జిహాద్ చేయుటకు బయలుదేరుము. అవిశ్వాసులతో పోరాడుము. కాని, అన్యాయముగా ప్రవర్తించకుము, వాగ్దాన ఉల్లంఘనలకు పాల్పడకుము. శత్రువు శవాలను ముక్కలు ముక్కలుగా చేయకుము. పిల్లలను హత్య చేయకుము. ఇది దేవుని ఆదేశం. మరియు అతని ప్రవక్త సాంప్రదాయం.**

---

ఈ కథనములో బహుశా కథకుడు పొరపాటున మహిళల విషయాన్ని మర్చిపోయి ఉండవచ్చును. నిజానికి ఇతర కథనాలలో ఈ విషయాన్ని ఎంతో స్పష్టముగా తెలియజేశారు. హుజూర్ (స) ఎప్పుడైన ఏ ప్రాంతానికైన సైన్యాన్ని పంపుచున్నప్పుడు, మహిళలను హతమార్చకూడదు, వృద్ధులను చంపకూడదు, మత సేవకు జీవితాలను అంకితం చేసుకున్నవారిని చంపకూడదు, పండితులను చంపకూడదు అని నొక్కి చెప్పేవారు.

---

**సరియా జైద్ బిన్ హారిస రజి, సరియా వాదిఉల్ ఖురా, సరియా అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, సరియా అలీ బిన్ అబూ తాలిబ్ రజి, సరియా హజ్రత్ అబూబకర్ రజిల వాస్తవికత మరియు సంఘటనల ప్రస్తావన.**

---

**హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు గారి సూచనల మేరకు భారత దేశ విభజన తరువాత ఖాదియాన్‌లో 313 మంది దర్వేషులు ఉండేవారు.**

---

**గౌ॥ తయ్యబ్ అలీ సాహెబ్ బెంగాలీ గారు మృతి చెందిన దర్వేషులందరిలో చివరి వారు. ఇకపై ఖాదియాన్‌లో దర్వేషులు ఎవరు లేరు.**

---

**దర్వేషులు లేకుండా ఖాదియాన్‌లో నిర్వహించబడుతున్న మొట్ట మొదటి జల్సా సాలాన ఇది. నేటి నుండి ప్రారంభమవుచున్నది.**

---

**ఖాదియాన్‌లో ఉన్నటు వంటి క్రొత్త తరం వారు తమ పూర్వీకుల త్యాగాలను, సాంప్రదాయాలను నెలకొల్పడం కోసం వినయ, విధేయతలు మరియు స్వచ్ఛతతో ఖాదియాన్‌లో తమ జీవనాన్ని కొనసాగించవలెను. అల్లాహ్ తాలా వారికి అట్టి భాగ్యాన్ని కల్పించుగాకా!.**

---

**గౌ॥ తయ్యబ్ అలీ సాహెబ్ బెంగాలి దర్వేష్ ఖాదియాన్, గౌ॥ మిర్జా ముహమ్మద్ ద్దీన్ నాజ్ సాహెబ్ సదర్ సదర్ అంజుమన్ అహ్మదియ్య రబ్వా పాకిస్తాన్, గౌ॥ అక్మరాత్ ఖాకీఫ్ సాహెబ్ నేష్నల్ సదర్ జమాఅత్ అహ్మదియ్య తుర్కమనిస్తాన్‌ల సుగుణాల ప్రస్తావన, పరోక్ష జనాజ నమాజ్‌ల ప్రకటన.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 27 డిసంబర్ 2024, ( 27 ఫతహ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఈరోజు కూడా నేను కొన్ని యుద్ధాలను గూర్చి ప్రస్తావిస్తాను. చరిత్రలో, జైద్ బిన్ హరిస్ యుద్ధం అని పిలువబడే ఒక యుద్ధం గురించి మనకు ప్రస్తావన కనిపిస్తుంది. ఈ యుద్ధం బనూ జుజామ్ తెగకు సమీపంలో ఉన్నటు వంటి హిస్మా ప్రాంతంలో జుమాదిఉల్ ఆఖిర్ 6 హిజ్రిలో జరిగింది. హిస్మా బను జుజామ్ తెగకు చెందిన ఒక పట్టణం. ఈ నగరం మదీనా నుండి ఎనిమిది రాత్రుల ప్రయాణ దూరంలో ఉన్నది. ఆ కాలపు రవాణా మార్గాల దృష్ట్యా చూసినచో ఇది చాలా సుదీర్ఘమైన ప్రయాణం. అల్లామా ఇబ్న్ ఖయ్యిమ్ గారు జాదుల్-మాద్‌లో ఈ యుద్ధం ఖచ్చితంగా హుదైబియా ఒప్పందం తర్వాత, అంటే హిజ్రి ఏడవ సంవత్సరంలో జరిగిందని పేర్కొన్నారు. **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 681) (సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూం. 6, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరూట్, పేజి. 89) (ఫుర్ఖాంగ్-ఎ-సిరత్, జవార్ అకాడమీ, పేజి. 102)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి కూడా వివిధ చరిత్ర పుస్తకాలపై చర్చిస్తూ ఈ యుద్ధంను గూర్చి ఈ విధముగా వ్యాఖ్యానించారు. "ఈ యుద్ధం జరిగిన తేదీకి సంబంధించి, ఒక అస్పష్టత ఉంది, దాని ప్రస్తావన అవసరం. ఇబ్న్ సాద్ మరియు అతని తరువాతి కాలంలో, జీవిత రచనలు చేసిన ఇతర పండితులు ఈ యుద్ధం తేదీని జమాది అల్-అఖిర్ 6 హిజ్రి లో నమోదు చేశారు మరియు దీనిని ప్రామాణికమైనదిగా ప్రకటించారు. అయితే, అల్లామా ఇబ్న్ ఖయ్యూమ్ గారు జాదుల్-మాద్‌లో ఈ యాత్ర హుదైబియా ఒప్పందం తర్వాత 7 హిజ్రి లో జరిగిందని వివరించారు. బహుశా ఇబ్న్ ఖయ్యూమ్ వాదనకు ఆధారం ఏమిటంటే, ఈ యుద్ధంకు కారణంను చూసినచో దిహ్యా కల్బీ రజి ఖైసర్‌ను కలిసిన తర్వాత మదీనాకు తిరిగి వస్తుండగా, వారిని బాను జుజామ్ తెగవారు మార్గమధ్యలో దోచుకున్నాడని కథనం చెబుతుంది. హుదైబియా ఒప్పందం తర్వాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వ సల్లం దిహ్యా రజికు ఒక లేఖ ఇచ్చి ఖైసర్ వద్దకు పంపారని ధృవీకరించబడింది. అందుకే ఈ సంఘటన హుదైబియా ఒప్పందానికి ముందు జరిగి ఉండకపోవచ్చు. ఈ సాక్ష్యం పూర్తిగా స్పష్టంగా మరియు ఖచ్చితముగా ఉంది. కావున దీనిని ఆధారం చేసుకోనియే ఇబ్న్ సాద్ కథనమును రద్దుచేయడం జరిగింది. కాని " మరల ఇలా వ్రాశాడు: "అయితే, ఈ భవదీయుడి అభిప్రాయం ఏమిటనగా, అల్లామా ఇబ్న్ ఖయ్యిమ్ గమనించని ఒక విషయం ఉంది, అదేమిటనగా, బహుశా దిహ్యా రజి ఖైసర్‌ను కలవడానికి ఒకటి కంటే ఎక్కువసార్లు సిరియాకు ప్రయాణించాడు. మరో మాటలో చెప్పాలంటే, మొదటిసారి, అంటే, హుదైబియా ఒప్పందానికి ముందు, అతను వాణిజ్య ప్రయోజనం కోసం తన ఇష్టానుసారం వెళ్లి ఖైసర్‌ను కూడా కలిశాడు. రెండవసారి, హుదైబియా ఒప్పందం తర్వాత, అతను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లేఖతో అక్కడికి ప్రయాణించాడు మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతన్నే రాయబారిగా పంపారు. అతను ఇంతకు ముందే ఖైసర్‌ను కలిశాడనే ఆధారంగా అతన్ని ఎంచుకున్నారు. ఇబ్న్ ఇషాక్ మొదటి ప్రయాణంలో దిహ్యా రజి వాణిజ్య వస్తువులను కలిగి ఉన్నాడని వ్రాసిన వాస్తవం కూడా ఈ వివరణకు

మద్దతు ఇస్తుంది, కానీ హుదైబియా ఒప్పందం తర్వాత ప్రయాణంలో, వాణిజ్య వస్తువులతో స్పష్టమైన సంబంధం లేదని అనిపిస్తుంది. దిహ్యా రజి యొక్క ఈ ప్రయాణం కేవలం వాణిజ్య ప్రయోజనం కోసమేనని అయి ఉండవచ్చును. అయితే ఇబ్న్ సాద్ కథకుడు రెండవ ప్రయాణాన్ని మొదటి ప్రయాణంతో కలగొల్పు చేసి ఖైసర్‌ను కలిసే ఘట్టమును మరియు దోపిడి ఘట్టాలను బహుశా కలగల్పి ఉండవచ్చును. నిజం అల్లాహ్ కు బాగా తెలుసు." **(సిరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ, పేజీ 682)**

ఈ యుద్ధానికి సంబంధించిన సంఘటనలు మరియు పరిస్థితులకు సంబంధించిన మరిన్ని వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. ఇబ్న్ ఇషాక్ ఇలా పేర్కొన్నారు. రిఫాఅ బిన్ జైద్ జుజామి తన జాతి ప్రజల వద్దకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లేఖను తీసుకువచ్చారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఇస్లాం సందేశాన్ని పంపారు. ఫలితముగా వారు ఇస్లాంను స్వీకరించారు. అదే సమయంలో, హజ్రత్ దిహ్యా బిన్ ఖలీఫా కల్బీ రోమన్ చక్రవర్తి ఖైసర్‌ను కలిసి తిరిగి వస్తున్నాడు. వారిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రోమ్ చక్రవర్తి ఖైసర్ వద్దకు పంపారు. ఖైసర్ వారికి రజి బహుమతులు ఇచ్చి, వారికి వస్త్రాలను కూడా అందించారు. మార్గంలో వారికి హునైద్ బిన్ ఉస్ మరియు అతని కుమారుడు ఉస్ బిన్ హునైద్‌లు ఎదురు పడ్డారు. ఇబ్న్ సాద్ కథనం ప్రకారం, హునైద్ బిన్ ఆరిజ్ మరియు అతని కుమారుడు ఆరిజ్ బిన్ హునైద్‌లకు సులై తెగవారు ఎదురుపడ్డారు. సులై' తెగవారు జుజామ్ తెగకు చెందిన ఒక శాఖ. వారు ఇరువురు హజ్రత్ దిహ్యాపై దాడి చేసి, వారి ఉన్నదంతయు దొంగిలించారు. అతని వద్ద ఒక పాత వస్త్రం తప్ప మరేమీ మిగిల్చలేదు. ఈ వార్త రిఫా బిన్ జైద్ తెగకు చెందిన బను జుబైబ్‌కు చేరింది. ఈ తెగ అప్పటికే ఇస్లాంను స్వీకరించింది మరియు ఈ తెగ ప్రజలు హునైద్ మరియు అతని కొడుకు వైపు బయలుదేరారు. వారు ఆ ఇరువురితో పోరాడి హజ్రత్ దిహ్యా రజి వస్తువులను తిరిగి పొందారు. హజ్రత్ దిహ్యా రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకోని తనకు జరిగిన విషయాన్ని తెలియజేసి, హునైద్ మరియు అతని కుమారుడిపై ప్రతీకారం తీర్చుకోవడానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి కోరాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైద్ బిన్ హరిస్ రజిను 500 మంది పురుషులతో పంపారు. హజ్రత్ దిహ్యా రజిను కూడా ఆ సైన్యంతో తిరిగి పంపారు. హజ్రత్ జైద్ రాత్రిపూట ప్రయాణించి పగలు దాక్కునేవాడు. ఆయనతో పాటు బను ఉజ్రా తెగకు చెందిన ఒక గైడ్ కూడా ఉన్నాడు. మరోవైపు, బను జుజామ్‌లోని కొన్ని తెగలు కూడా కలిసి వచ్చాయి. ఇందులో ఫుత్నాన్‌కు చెందిన తెగ వారందరు, వయిల్ తెగ, సలామాన్ తెగకు చెందిన కొందరు మరియు సాద్ బిన్ హుజైమ్ తెగకు చెందిన కొందరు ఉన్నారు. రిఫాహ్ బిన్ జైద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లేఖను తన ప్రజలకు తీసుకువచ్చినప్పుడు, వారు హర్రతుల్-రాజా ప్రాంతంలో ఉన్నారు. హర్రతుల్-రాజా అనేది జుజామ్‌లోని నల్లటి గులకరాళ్ళ గల ప్రాంతం. ఆ సమయంలో రిఫాహ్ ఖురా రబ్బా అనే ప్రాంతంలో ఉన్నాడు. ఖురా రబ్బా విషయానికొస్తే, అది బను జుజామ్ పరిసరాల్లోని ప్రాంతం అని నమోదు చేయబడింది. రిఫాహ్‌కు ఈ సంఘటన గురించి పూర్తిగా తెలియదు. బను ఉజ్రా నుండి వచ్చిన గైడ్ హజ్రత్ జైద్ బిన్ హరిస్ రజిను మరియు అతని సహచరులను హునైద్, అతని కుమారుడు మరియు వారి తెగవారు నివాసం ఉంటున్న ప్రాంతానికి తెల్లవారు జామున అకస్మాత్తుగా చేరవేసినాడు. సహచరులు రిజ్వానుల్లాహ్‌లు వారిపై దాడి చేసి వారిని చంపారు. చాలా రక్తపాతం జరిగింది మరియు హునైద్ మరియు అతని కుమారుడు చంపబడ్డారు. వారి పశువులు, ఒంటెలు మరియు స్త్రీలను స్వాధీనం చేసుకున్నారు. 1,000 ఒంటెలు మరియు 5,000 మేకలు మరియు 100 మంది మహిళలు మరియు పిల్లలను బందీలుగా తీసుక వచ్చారు. **(సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 6, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరుట్, పేజీ. 88)(ఫుర్హాంగ్-ఎ-సిరాత్, జవార్ అకాడమీ, పేజీలు. 101 మరియు 243)**

ఈ దాడి తర్వాత జుజామ్ తెగకు చెందిన బను జుబైబ్ శాఖ మదీనాకు వచ్చినట్లు ప్రస్తావన ఉంది. జైద్ తన మిషన్‌ను పూర్తి చేసుకోని మదీనాకు చేరుకోవడానికి ముందే జుజామ్ తెగకు చెందిన బాను జుబైబ్ శాఖ ప్రజలకు ఈ యుద్ధంను గూర్చి తెలిసింది. అందువల్ల వారు తమ అధిపతి రిఫా బిన్ జైద్‌తో కలిసి పవిత్ర ప్రవక్త (స) వద్దకు వచ్చి, "ఓ అల్లాహ్ ప్రవక్తా!, మేము ఇస్లాంను స్వీకరించాము మరియు మా మిగిలిన ప్రజల రక్షణ విషయంలో కూడ లిఖిత పూర్వక ఒప్పందం జరిగింది. ఇస్లాంను అంగీకరించని వారికి కూడా భద్రత కల్పించబడునని లిఖిత పూర్వక ఒప్పందం జరిగింది. అయితే, మీరు పంపిన సైన్యం దాడి చేసి వారిలో కొంతమందిని చంపింది, ఇతరులను బంధించింది మరియు కొంత యుద్ధ సంపదను సమకూర్చుకున్నది. మేము ఇప్పటికే ఇస్లాంను అంగీకరించాము మరియు వారికి భద్రత కల్పించుటకు లిఖితపూర్వక ఒప్పందం జరిగింది. అయితే, మా తెగను ఈ దాడిలో ఎందుకు పాల్గొనేలా చేశారు? మాపై ఎందుకు దాడి జరిగింది?" అని విన్నవించుకున్నారు. అందుకు దైవ ప్రవక్త (స) "అవును, అది నిజమే" అని బదులిచ్చారు. హుజూర్ (స) ఎటువంటి కారణం చెప్పలేదు. హుజూర్ (స) ఇలా అన్నారు, "మీరు నిజం చెబుతున్నారు, కానీ జైద్‌కు దీని గురించి తెలియదు.". ఈ సందర్భంగా ప్రజలను చంపడం పట్ల హుజూర్ (స) తన పశ్చాత్తాపాన్ని చాలాసార్లు వ్యక్తం చేశారు. అప్పుడు రిఫాఅ సహచరుడు అబూ జైద్ ఇలా అన్నాడు, "ఓ అల్లాహ్ ప్రవక్తా!, చంపబడిన వారి విషయంలో మాకు ఎటువంటి డిమాండ్ లేదు. ఇది ఒక అపార్థం వల్ల జరిగింది. ప్రాణాలతో బయటపడిన వారిని మరియు జైద్ మా తెగ నుండి సేకరించిన యుద్ధ సంపదను మాకు తిరిగి ఇవ్వాలి." అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా స్పందించారు, "అవును, ఇది ఖచ్చితంగా సరైనది." వేలాది గొర్రెలు, ఒంటెలు, ఆస్తులు మరియు 100 మంది బందీలు మొదలైన వాటిని, వారిని తిరిగి ఇవ్వాలి. ఆపై దైవ ప్రవక్త హజ్రత్ అలీ రజిను జైద్ వైపు పంపారు మరియు వారికి తన ఖడ్గాని చిహ్నంగా ఇచ్చారు, ఆ తెగకు చెందిన బందీలను మరియు ఆస్తులను విడుదల చేయమని జైద్ రజి చెప్పారు. జైద్ ఈ సూచనలు అందుకున్న వెంటనే, అతను బందీలందరిని విడుదల చేసి, యుద్ధ సంపదను తిరిగి ఇచ్చారు. **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజీలు 681-682)** విస్తారమైన సంపద ఉంది.

ముస్లింలు యుద్ధ సంపదను పొందడానికి దాడి చేశారని ఆరోపణలు చేస్తుంటారు. కానీ మనం చూడగలిగే ఇస్లాం స్థాపించాలనుకునే ఉన్నత ప్రమాణాలను ఇదొక నిదర్శనం. నేడు, ముస్లింలు కూడ పరస్పర శత్రుత్వం కారణంగా ఇతర ముస్లింలను చంపుతూనే ఉన్నారు. కాని ఇక్కడ కేవలం ఒప్పందం కుదుర్చుకున్న వారి పట్ల సానుభూతితో వ్యవహరించడం జరిగింది.

ఆ తరువాత జైద్ బిన్ హరిస్ రజి చేసిన మరొక దండయాత్ర గురించి ప్రస్తావించబడింది. ఈ దండయాత్ర 6 హిజ్రి, రజబ్ మాసంలో వాదిఉల్-ఖురాలో జరిగింది. (షరా జుర్కానీ, వాల్యూమ్. 3, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 133) అనగా హిస్మా దండయాత్ర తర్వాత దాదాపు ఒక నెల తర్వాత, ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జైద్ బిన్ హరిస్ రజిను వాదిఉల్-ఖురా వైపు పంపడం జరిగింది.

వాదిఉల్-ఖురాకు సంబంధించి ఇలా పేర్కొనడం జరిగింది. ఇది మదీనాకు ఉత్తరాన సిరియా వైపు దాదాపు 350 కి.మీ దూరంలో ఉంది. **(ముఅజుముల్ ముఆలిముల్ జాగ్రోఫియా ఫి స్సిరాతిన్నబవియ్య పేజీ 250. దారే మక్తల్ లిన్నషర్ వతవజీఉ 1982)** మరొక కథనంలో, ఈ ప్రాంతంలో మజ్‌హిజ్ మరియు ఖుజాఅ తెగలు అక్కడ గుమిగూడారని ప్రస్తావించబడింది. ముజర్ తెగకు చెందిన కొందరు అక్కడ గుమిగూడారని కూడా చెప్పబడింది, కానీ అది యుద్ధ స్థాయికి చేరుకోలేదు. **(సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 6, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 93)**

అయితే, ఇబ్న్ హిషామ్ మాత్రం, సహచరులు వాదిఉల్-ఖురా వద్ద ఫుజారా తెగను ఎదుర్కొన్నారని ఫలితముగా అనేక మంది సహచరులు అమరులయ్యారని పేర్కొన్నారు. ఈ క్రమంలో జైద్ రజి కూడా తీవ్రంగా గాయపడ్డాడు. (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్ పేజీ 875, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్) కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతన్ని రక్షించాడు. సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో కూడ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి కూడ ఈ పోరాటం వాస్తవానికి జరిగిందని రాశారు.

తరువాత అబ్దుర్ రెహమాన్ బిన్ ఔఫ్ దండయాత్ర గురించి ప్రస్తావన ఉంది. ఈ దండయాత్ర హిజ్రి 6వ సం॥, షహబాన్ మాసంలో దుమతుల్-జందల్ లో జరిగింది. దుమతుల్-జందల్ సిరియా సరిహద్దుకు దగ్గరగా ఉన్న స్థావరం, మదీనాకు ఉత్తరాన దాదాపు 450 కి.మీ. దూరంలో ఉంది. **(దాయిరే మా'ఆరిఫ్, సిరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, వాల్యూమ్. 7, పేజీ. 249)**

హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజిను ఆధారం చేసుకోని ఇబ్న్ ఇషాక్ మరియు ముహమ్మద్ బిన్ ఉమర్ ఇలా పేర్కొన్నారు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుర్రహమాన్ బిన్ ఔఫ్‌ను పిలిపించి, "దేవుని చిత్తమైతే

ఈ రోజు లేదా రేపు నేను మిమ్మల్ని దండయాత్రకు పంపుతాను కాబట్టి సన్నాహాలు చేసుకోండి" అని అన్నారు. **(సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 6, పేజీ. 93, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరూట్)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి దీని వివరాలను ఈ క్రింది విధంగా రాశారు: "ఈ యుద్ధం తయారీ మరియు నిష్క్రమణకు సంబంధించిన సందర్భోచితంగా, ఇబ్న్ ఇషాక్ 'అబ్దుల్లా బిన్' ఉమర్ రజి యొక్క ఆసక్తికరమైన కథనాన్ని నమోదు చేశారు, ఒక సందర్భంలో మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూ బకర్ రజితో కలిసి కూర్చున్నప్పుడు, 'ఉమర్ రజి, ఉస్మాన్ రజి, 'అలీ రజి, మరియు 'అబ్దుర్-రెహ్మాన్ బిన్' ఔఫ్ రజి కూడా ఉన్నారు, మరియు ఒక యువ అన్సారీ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకు వచ్చి, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! విశ్వాసులలో ఎవరు గొప్పవారు?' అని అడిగాడు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, 'తన వ్యక్తిత్వంలో అత్యంత గొప్పవాడు' అని ప్రతిస్పందించారు." ఉత్తమ విశ్వాసి యొక్క సంకేతం ఏమిటంటే అతని నైతికత అత్యున్నతమైనది.

ఇతర సాధారణ చర్చలు జరుగుతాయి. ఇది యుద్ధాలకు మరియు ప్రతిఘాదులకు సంబంధించి సమయమైనప్పటికీ ఈ సమయంలో వివిధ సలహాలు ఇవ్వబడతాయి, ఇవి మనకు అత్యంత ముఖ్యమైనవి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, 'తన వ్యక్తిత్వంలో అత్యంత ఉన్నతమైనవాడు' అని ప్రతిస్పందించారు. "అప్పుడు ఆయన, 'అయితే, ఓ అల్లాహ్ ప్రవక్తా! అత్యంత నీతిమంతుడు ఎవరు?' అని అడిగారు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, 'మరణాన్ని ఎక్కువగా గుర్తుంచుకునేవాడు మరియు దాని కోసం ముందుగానే సిద్ధం చేసుకునేవాడు' అని ప్రతిస్పందించారు." తయారీ అంటే ఏమిటి? ఎవరైనా తన హక్కును నెరవేర్చారా మరియు అతని ఆజ్ఞలను పాటించారా అనే విషయంలో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల భయపడటం. ఇది మరణానికి నిజమైన తయారీ. "దీని తర్వాత, అన్సారీ సహచరుడు మౌనంగా ఉండిపోయాడు మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మా వైపు చూసి ఇలా అన్నారు:""ఓ ముహాజిరున్ ప్రజలారా! అని పలిచారు. ఆపై కొన్ని సలహాలు ఇచ్చారు.

ఐదు చెడులు ఉన్నాయి, వాటి కోసం నేను అల్లాహ్ రక్షణ కోరుతున్నాను, అవి నా సమాజంలో ఎప్పుడూ పాతుకపోకూడదు, ఎందుకంటే అవి అభివృద్ధి చెందుతున్న ఏ జాతిని అయినా నాశనం చేస్తాయి.

"మొదట, అసభ్యత మరియు వ్యభిచారం ఏ దేశంలోనూ వ్యాపించదు కాని, వారు దానిని బహిరంగంగా నిర్వహించడం ప్రారంభించేంత వరకు. ఫలితంగా, అటువంటి వ్యాధులు మరియు జబ్బులు వ్యాప్తి చెందుతాయి"

ఇది నేటి ప్రపంచంలో సర్వసాధారణమైందని మనం చూస్తున్నాము. దైవ ప్రవక్త (స) దీని నుండి రక్షణ కోరారు, కాబట్టి ముస్లింలు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

"రెండవది, తూకం మరియు కొలతలలో నిజాయితీ లేకపోవడం అనే చెడు ఏ దేశంలోనూ వేళ్ళూనుకోకూడదు. ఎందుకనగా దాని ఫలితంగా, కరువు, కష్టాలు, ప్రతికూలతలు మరియు నిరంకుశ మరియు అన్యాయమైన పాలన వారిపైకి పంపబడుతుంది."

ముస్లింలలో చాలా నిజాయితీ లేకపోవడం అనేది సర్వసాధారణమైనది. కాబట్టి దీనిపై కూడా చాలా శ్రద్ధ వహించాలి. వారు దీనిని అర్థం చేసుకుంటే. అహ్మదీలు దీనిని ప్రత్యేకంగా గమనించాలి.

"మూడవదిగా, జకాత్ మరియు దానధర్మాలు చేయడంలో ఏ జాతి కూడా ఎప్పుడూ ఉదాసీనత మరియు నిర్లక్ష్యం ప్రదర్శించకూడదు. లేనిచో ఫలితంగా, వర్షపాతం కొరతను ఎదుర్కొవడం జరుగుతుంది. దేవుడు తన సృష్టిలోని జంతువులు మరియు పశువుల పట్ల శ్రద్ధ వహించకపోతే, అటువంటి జాతి నుండి ఆ వర్షపాతం శాశ్వతంగా నిలిపివేయబడుతుంది."

ఇది అల్లాహ్ శిక్షకు సంకేతం, దీని నుండి మనం రక్షణ పొందాలి. ప్రవక్త (స) కూడా తాను కోరుకునే విధంగానే దీని నుండి రక్షణ పొందమని చెప్పారు.

"నాల్గవది, ఏ జాతి కూడా దేవుడు మరియు ఆయన దూత యొక్క నిబంధనను ఉల్లంఘించకూడదు. ఉల్లంఘించినచో దాని ఫలితంగా, వారి శత్రువుల జాతి వారిని పాలించును ఫలితముగా వారు వారి హక్కులను హరించివేయడం ప్రారంభిస్తారు."

నేటి ముస్లింల పరిస్థితి కూడా ఇదే. వారు తమ ప్రమాణాలను ఉల్లంఘించే వారని స్పష్టంగా తెలుస్తుంది. అల్లాహ్ కరుణించి, వారు అర్థం చేసుకునేలా చేయును గాకా!.

"ఐదవది, ఏ జాతి పండితులు మరియు నాయకులు తమ లక్ష్యాల కోసం షరియాను వక్రీకరించే ప్రయత్నంలో మతపరమైన తీర్పులు జారీ చేయకూడదు. అలా చేసినచో ఫలితంగా, అంతర్గత హింస మరియు సంఘర్షణలు వరుసగా తలెత్తగలవు."

ఈ రోజుల్లో ముస్లింలలో మతతత్వం సర్వసాధారణమైంది. ప్రవక్త (స) వేటి నుండి రక్షణ కోరినారో, అవి నేడు ముస్లింలలో మనం చూస్తున్నాము. అల్లాహ్ కరుణించుగాకా!.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఈ బంగారు ప్రసంగం దేశాల ప్రగతికి మరియు క్షీణతకు గల కారణాల గురించి అద్భుతమైన అంతర్దృష్టిని అందిస్తుంది. అంతేకాకుండా, ముస్లింలు ఆచరించదలచుకున్నచో నేటి కాలంలో కూడా ఒక అద్భుతమైన పాఠంగా ఉపయోగపడుతుంది." **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజీలు 713-714)**

ముస్లింలు వీటిపై దృష్టి పెడితే బాగుండును.

వివిధ దండయాత్రల పరిస్థితులు మరియు సంఘటనల గురించి, హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ రజి ఇలా వివరించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుర్ రెహమాన్ బిన్ ఔఫ్ రజిను రాత్రిపూట దుమాతుల్-జందల్ వైపు బయలుదేరమని ఆదేశించారు. సైన్యం జుర్ఫ్ వద్ద మకాం వేసింది మరియు 700 మంది సైనికులు ఉన్నారు. జుర్ఫ్ గురించి ఇది మదీనాకు ఉత్తరాన మూడు మైళ్ల దూరంలో ఉన్న ప్రదేశం అని వ్రాయబడింది. **(సుబులుల్-హుదా వర్రిషాద్ వాల్యూమ్. 6, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 94) (ఫుర్హాంగ్-ఎ-సిరాత్, జవార్ అకాడమీ, పేజీ. 114)**

ఈ దండయాత్ర గురించి, హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ సాహిబ్రా ఇలా అన్నారు: "ఇప్పుడు, ఇస్లామిక్ ప్రభావ పరిధి చాలా వేగంగా విస్తరించడం ప్రారంభమైంది మరియు ఇస్లాం మతం ప్రచారం సుదూర ప్రాంతాలకు కూడా చేరుకోవడం ప్రారంభమైంది. అయితే, దీనితో పాటు, ఈ సుదూర ప్రాంతాలలో కూడా వ్యతిరేకత పెరుగుతోంది. ఇస్లాం పట్ల మొగ్గు చూపిన వారు తమ తెగల వారి నుండి హింసను ఎదుర్కోవలసి వచ్చింది మరియు ఈ హింసకు భయపడి, చాలా మంది బలహీన స్వభావులు తమ ఇస్లాంను వ్యక్తపర్చలేక పోయేవారు. అందువల్ల, యుద్ధ ప్రయాణాల ఉద్దేశ్యాలలో, అదనపు ఉద్దేశ్యం జోడించబడింది, వివిధ ప్రజలు తమ హృదయాలలో ఇస్లాం వైపు మొగ్గు చూపినప్పటికీ, హింస భయం కారణంగా ఇస్లాంను అంగీకరించకుండా నిరోధించబడిన తెగల వైపు సైన్యాలను పంపడం జరిగింది. మరో మాటలో చెప్పాలంటే, ఈ సైన్యాలను పంపడం వెనుక గల ఉద్దేశ్యం ఏమిటనగా, ఇస్లాం నొక్కిచెప్పబడిన మత స్వేచ్ఛను స్థాపించడం. "ఈ ప్రాథమిక లక్ష్యంతో, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 'అబ్దుర్-రెహమాన్ బిన్ 'ఔఫ్ రజి' నాయకత్వంలో ఒక సైన్యాన్ని పంపారు, వారిని హిజ్రీ 6వ సంవత్సరం షాబాన్ నెలలో దూరప్రాంతమైన దుమాతుల్-జందల్‌కు పంపారు. శాంతి స్థాపన కోసం హిజ్రీ 4వ సంవత్సరంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడా ఈ ప్రదేశానికి ప్రయాణించారని పాఠకులు గుర్తుచేసుకోవచ్చు. ఈ విధంగా, పేర్కొన్న ప్రాంతం రెండు సంవత్సరాల క్రితం ఇస్లాం ప్రభావ వలయంలోకి ప్రవేశించింది మరియు ఈ ప్రాంత నివాసితులకు ఇస్లామిక్ బోధనల గురించి తెలియదు. బదులుగా, ఊహించదగిన విధంగా, వారిలో ఒక సమూహం ఇస్లాం వైపు మొగ్గు చూపింది కానీ వారి నాయకులు మరియు తెగల వ్యతిరేకత కారణంగా ధైర్యం చూపలేక పోయారు. హిజ్రీ ఆరవ సంవత్సరంలో, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 'అబ్దుర్-రెహమాన్ బిన్ 'ఔఫ్ రజి' నాయకత్వంలో ప్రముఖ సహచరులతో కూడిన పెద్ద సైన్యాన్ని దుమాతుల్-జందల్‌కు పంపారు."

"దీని తరువాత, ప్రవక్త సల్లం తన సన్నిహిత సహచరుడు 'అబ్దుర్-రెహమాన్ బిన్ 'ఔఫ్ రజి'ను ఉద్దేశించి, "ఇబ్నే 'ఔఫ్! సిద్ధంగా ఉండండి, ఎందుకంటే నేను మిమ్మల్ని సైన్యాధిపతిగా సిరియా యుద్ధం పై పంపాలనుకుంటున్నాను అని అన్నారు. కాబట్టి, మరుసటి రోజు, అబ్దుర్-రెహమాన్ బిన్ ఔఫ్ రజి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు హాజరు అయ్యారు, మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన చేతులతో అబ్దుర్-రెహమాన్ బిన్ ఔఫ్‌రజి తలపాగాను తన తలపై కట్టి, బిలాల్ రజికు ఒక జెండాను అప్పగించమని ఆదేశించారు. అప్పుడు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుర్-రెహమాన్ బిన్ ఔఫ్ రజి నాయకత్వంలో సహచరుల సైన్యాన్ని నియమించి వారితో ఇలా అన్నారు:

"ఓ ఇబ్న్ ఔఫ్, ఈ జెండాను తీసుకోండి, మీరందరూ అల్లాహ్ మార్గంలో

జిహాద్ కోసం బయలుదేరండి మరియు అవిశ్వాసులతో పోరాడండి, కానీ ఇక్కడ చూడండి, నిజాయితీగా ప్రవర్తించండి, ప్రమాణాలు ఉల్లంఘించవద్దు, శత్రువుల శవాలను ముక్కలు చేయవద్దు, మరియు పిల్లలను చంపవద్దు. ఇది దేవుని ఆజ్ఞ మరియు అతని ప్రవక్త యొక్క సున్నత్ ఆచారం".

ఈ కథనంలో, బహుశా కథకుడు స్త్రీల ప్రస్తావనను పొరపాటున విస్మరించి ఉండవచ్చు. లేకపోతే, మరొక చోట, ప్రవక్త (స) సైన్యాన్ని పంపినప్పుడు (అంటే వారిని ఎక్కడికైనా పంపినప్పుడు), స్త్రీలను, వృద్ధులను మరియు మత సేవకు అంకితమైన వారిని చంపకూడదని కూడా ఆయన నొక్కి చెప్పారని వివరించబడింది.

ఆ తరువాత, ప్రవక్త(స) హజ్రత్ అబ్దుర్-రెహ్మాన్ బిన్'ఔఫ్ రజిను దుమాతుల్-జందల్‌కు బయలుదేరి, ఈ అంశాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి ప్రయత్నించమని ఆదేశించారు. ఎందుకంటే ప్రజలు యుద్ధం మరియు ఘర్షణ నుండి తమ చేతులను నిగ్రహించుకుంటే, అది ఉత్తమ సందర్భం అవుతుంది. ఇంకా, ప్రవక్త (స) 'అబ్దుర్-రెహ్మాన్ బిన్ 'ఔఫ్ రజిను ఈ సందర్భంలో, ప్రజల అధిపతి కుమార్తెను వివాహం చేసుకోవడం సముచితమని (వారు ఈ ప్రతిపాదనను అంగీకరిస్తే) ఆదేశించారు. ఆ తరువాత, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సైన్యానికి వీడ్కోలు పలికారు మరియు అబ్దుర్ రెహమాన్ బిన్ ఔఫ్ రజి 700 మంది సహచరులతో అరేబియాకు ఉత్తరాన మరియు సిరియా సరిహద్దుకు సమీపంలో తబూక్‌కు ఈశాన్యంగా ఉన్న దుమాతుల్-జందల్‌కు బయలుదేరారు. ఈ ఇస్లామిక్ సైన్యం దుమా చేరుకున్నప్పుడు, మొదట్లో దుమా ప్రజలు యుద్ధానికి సిద్ధంగా ఉన్నట్లు మరియు ముస్లింలను ఖడ్గంతో బెదిరించినట్లు అనిపించింది. అయితే, క్రమంగా, 'అబ్దుర్-రెహమాన్ బిన్ ఔఫ్ రజి' మధ్యవర్తిత్వంతో, వారు ఈ ఉద్దేశ్యం నుండి దూరంగా ఉన్నారు. కొన్ని రోజుల తర్వాత, వారి అధిపతి, క్రైస్తవుడైన అస్బాగ్ బిన్ ఉమర్ కల్బీ, స్వచ్ఛమైన హృదయంతో ఇస్లాంను అంగీకరించారు. ఇంకా, అతనితో పాటు, అతని తెగకు చెందిన చాలా మంది, బహుశా వారి హృదయాలలో ఇస్లాం వైపు మొగ్గు చూపిన వారు ముస్లింలుగా మారారు మరియు వారి విశ్వాసంలో ఉండాలనుకునే వారు కూడా పూర్తి హృదయ సంతృప్తితో ఇస్లామిక్ ప్రభుత్వానికి కట్టుబడి ఉంటామని అంగీకరించారు. వారు ఎవరినీ కూడ ఇస్లాంను స్వీకరించమని బలవంతం చేయలేదు. చాలా మంది ఇస్లాంను అంగీకరించలేదు. అయినా కూడ వారు ప్రభుత్వానికి విధేయత చూపారు.

"ఈ విధంగా, ఈ యాత్ర గొప్ప విజయంతో మరియు శ్రేష్ఠతతో ముగిసింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సూచనల ప్రకారం, 'అబ్దుర్-రెహమాన్ బిన్' ఔఫ్ రజి దుమతుల్-జందల్ అధిపతి కుమార్తె తమదుర్‌ను వివాహం చేసుకుని మదీనాకు తిరిగి వచ్చారు. అంతేకాకుండా, దేవుని దయ మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రార్థన ఆశీర్వాదంతో, తమదుర్ మరియు 'అబ్దుర్-రెహమాన్ బిన్' ఔఫ్‌లకు ఒక కుమారుడు జన్మించాడు. అతను ఇస్లాం యొక్క ప్రత్యేకమైన భక్తులలో ఒకడిగా మారిపోయాడు మరియు విజ్ఞానం మరియు పరిజ్ఞానంలో ఎంతో ఉన్నత స్థానాన్ని పొందాడు. అతని కాలంలో అత్యంత ప్రసిద్ధ పండితుడిగా పరిగణించబడ్డారు. అతని పేరుఅబూ సలామాజుహ్రీ."**(సీరత్ ఖాతమున్న బియ్యాన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజీలు. 713-716)**

అబూ సలామా జుహ్రీ గురించి ఇబ్న్ సాద్ ఇలా వ్రాశాడు: **కాన సిఖతన్ ఫఖీహన్ కసీరల్ హదీసి** అనగా అబూ సలామా నమ్మదగిన న్యాయనిపుణుడు మరియు హదీస్‌లను సమృద్ధిగా వివరించేవాడు.

సైద్ బిన్ ఆస్ ఇబ్న్ ఉమయ్యను ముఆవియా ఇబ్న్ అబీ సుఫ్యాన్ గవర్నర్‌గా నియమించినప్పుడు, అతను అబూ సలామాను మదీనా యొక్క అధికారిక న్యాయమూర్తిగా చేసాడు. అబూ సలామాకు 72 సంవత్సరాలు మరియు అతను హిజ్రి 94 లో మరణించాడు. **(అత్తబ్ఖాతుల్-కుబ్రా, దారుల్ కుతుబుల్-ఇల్మియా, బీరుట్, పేజీలు. 118-120)**

మరల ఫదక్ వైపు హజ్రత్ అలీ ఇబ్న్ అబీ తాలిబ్ యుద్ధం. చారిత్రక రికార్డులలో. ఈ దండయాత్ర హిజ్రి 6వ సం॥ షాబాన్ మాసంలో జరిగింది అని వ్రాసారు. దైవ ప్రవక్త హజ్రత్ అలీ రజిను వంద మంది సైనికుల బృందంతో ఫదక్‌కు పంపారు, బాను సాద్ బిన్ బకర్ తెగను లక్ష్యంగా చేసుకున్నారు. ఫదక్ అనేది ఖైబర్ సమీపంలోని ఒక స్థావరం అని నమోదు చేయబడింది, ఇది మదీనా నుండి ఆరు రోజుల ప్రయాణంలో ఉంది. హిజ్రి 7వ సం॥ లో, ఖైబర్ యుద్ధం సమయంలో, ఈ ప్రాంతాన్ని యుద్ధం లేకుండా జయించారు. నేడు, ఇది ఖర్జూరం మరియు వ్యవసాయ కార్యకలాపాలతో సమృద్ధిగా ఉన్న ఒక ప్రధాన పట్టణం, మరియు దీనిని ఇప్పుడు అల్-హాయిత్ అని పిలుస్తారు. శత్రువులు ఒక సైన్యాన్ని సేకరించి ఖైబర్ యూదులకు సహాయం చేయడానికి ఉద్దేశించినట్లు దైవ ప్రవక్తకు సమాచారం అందింది. హజ్రత్ అలీ రజి రాత్రిపూట ప్రయాణించి పగటిపూట దాక్కునేవారు. **(సుబులుల్-హుదా వర్రిషాద్, వాల్యూమ్. 6, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 97)( ఫుర్హాంగ్-ఎ-సిరాత్, జవార్ అకాడమీ, పేజీ. 298) (ముజాముల్-మ'ఆలం అల్-జగ్రఫియా ఫై అల్-సిరా అల్-నబవియ్యా, దార్ మక్కా లి ల్-నష్ర్ వత్తౌజీయి', 1982, పేజీ 235)**

దీని వివరాలు సీరత్ ఖాతమున్నబియ్యాన్ (స)లో ఈ క్రింది విధంగా నమోదు చేయబడ్డాయి: "మదీనాలోని యూద ప్రజల విద్రోహం మరియు అల్లర్ల కారణంగా జరిగిన విధ్వంసం అరేబియా యూదుల హృదయంలో ఒక ముల్లులా మిగిలిపోయింది. ఇంకా, మదీనా యూదులను నాశనం చేసిన బను ఖురైజా యుద్ధం తరువాత, హిజాజ్ యూదులకు అతిపెద్ద కేంద్రంగా ఉన్న ఖైబర్ గ్రామం ఇస్లాంకు వ్యతిరేకంగా రహస్య కుట్రలకు ప్రధాన కార్యాలయంగా మారింది. అంతేకాకుండా, ఈ ప్రాంత యూదులు, చాలా ప్రతీకారం తీర్చుకునేవారు, అసూయపడేవారు మరియు క్రూరమైన వాటికి అలవాటు పడిన వారు, ఇస్లాంను నాశనం చేయడానికి మరియు ముస్లింలను నిర్మూలించడానికి తమ ప్రయత్నాలను కొనసాగించేవారు.

"హిజ్రి 6వ సం॥ షాబాన్ మాసంలో, బాను సాద్ బిన్ బకర్ తెగకు మరియు ఖైబర్ యూదులకు మధ్య రహస్య చర్చలు జరుగుతున్నాయని మరియు బాను సాద్ ఖైబర్ ప్రజల సహాయంతో తమ సైన్యాలను సమీకరిస్తున్నారని దైవ ప్రవక్తకు సమాచారం అందింది.

ఈ వార్త అందిన వెంటనే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజి నాయకత్వంలో సహచరుల సైన్యాన్ని పంపారు, వారు పగటిపూట దాక్కుని రాత్రిపూట ప్రయాణిస్తూ, ఈ ప్రజలు గుమిగూడుతున్న ప్రదేశానికి దగ్గరగా ఫదక్ సమీపంలోకి చేరుకున్నారు. ముస్లింలు బాను సాద్ గూఢచారి అయిన ఒక వ్యక్తిని పట్టుకున్నారు. హజ్రత్ అలీ రజి అతన్ని బంధించి, బాను సాద్ మరియు ఖైబర్ ప్రజల పరిస్థితి గురించి అతని అడిగి తెలుసుకున్నారు. మొదట, అతను పూర్తిగా తనకు ఏమి తెలియదని, వారితో ఎటువంటి సంబంధాలు లేవని వ్యక్తం చేశాడు. అయితే, చివరికి, క్షమాపణ మరియు అభయం పొందిన తర్వాత అతను ప్రతిదీ చెప్పాడు. తరువాత, ముస్లిం ప్రజలు అతన్ని తమ మార్గదర్శిగా చేసుకుని బాను సాద్ సమావేశమయ్యే ప్రదేశానికి వెళ్లారు, తరువాత వారు ఆకస్మిక దాడిని ప్రారంభించారు. ఈ ఆకస్మిక దాడి కారణంగా, బాను సాద్ కలవరపడి యుద్ధభూమి నుండి పారిపోయారు. హజ్రత్ అలీ రజి యుద్ధ సంపదను తీసుకొని మదీనాకు తిరిగి వచ్చారు మరియు ఈ విధంగా, ఈ ముప్పు తాత్కాలికంగా వాయిదా వేయబడింది. **(సీరత్ ఖాతమున్నబియ్యాన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి . ఎం.ఏ పేజి 716)**

మరల బను ఫజారా వైపు హజ్రత్ అబూ బకర్ రజి యొక్క యాత్రను గూర్చి ప్రస్తావించబడింది. ఈ యాత్ర కూడా హిజ్రి 6 వ సం॥లో జరిగింది. బను ఫజారా తెగ వారు మదీనాకు ఉత్తరాన సిరియా వైపు దాదాపు 350 కిలోమీటర్ల దూరంలో ఉన్న నజ్ద్‌లో ఉన్న వాదిఉల్-ఖురాలో నివసించేవారు. **(ముఅజముల్ ముఅలిముల్ జాగ్రాఫ్రియ ఫీ సీరతున్నబవియ్యతు పేజి 250, దారు మక్త లిన్నషర్ వత్తౌజీఇ 1982)(ఫ్రాంగ్ సీరత్ పేజి 300 జవార్ అకాడమీ కరాచి)**

ఈ యుద్ధంకు మొదట హజ్రత్ జైద్ బిన్ హారిస్ రజి నాయకత్వం వహించారని అత్తబ్ఖాతుల్-కుబ్రా మరియు సిరత్ ఇబ్న్ హిషామ్‌లలో వ్రాయబడింది. **(అత్తబ్ఖాతుల్-కుబ్రా, వాల్యూం. 2, దారుల్-కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ 68) ( ఇబ్న్ హిషామ్, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ 875)**

అయితే, సహీ ముస్లిం మరియు సునన్ అబీ దావూద్ ఈ దండయాత్రకు హజ్రత్ అబూ బకర్ రజిను సైన్యాధ్యక్షుడిగా నియమించారని పేర్కొన్నారు. సహీ ముస్లింలోని ఒక కథనం ప్రకారం, ఇయస్ బిన్ సలామా తన తండ్రి హజ్రత్ సలామా బిన్ అక్వా' రజి ఇలా తెలిపారు. "మేము ఫజారా తెగకు వ్యతిరేకంగా పోరాడాము మరియు హజ్రత్ అబూ బకర్ రజి మా నాయకుడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆయనను మాకు నాయకత్వం వహించడానికి నియమించారు. వారికి మరియు నీటి వనరు అయినా బావి మధ్య, అక్కడ ఒక బావి ఉన్నది. నీటి వనరు ఉన్నది. ఇంకా ఒక గంట ప్రయాణం ఉన్నది. హజ్రత్ అబూ బకర్ రజి రాత్రి చివరి భాగంలో సమీపంలోనే శిబిరం వేయమని మమ్మల్ని ఆదేశించారు. నీటి బావి నుండి ఒక గంట దూరంలో శిబిరం వేయమని ఆయన మాకు సూచించారు. మేము నీటి బావి వద్దకు చేరుకున్నప్పుడు, హజ్రత్ అబూ బకర్ రజి అన్ని వైపుల నుండి దాడి చేసి, ప్రతిఘటించిన వారిని చంపి, ఖైదీలను

బంధించారు. “నేను స్త్రీలు మరియు పిల్లలతో కూడిన ఒక గుంపు పర్వతాల వైపు పరిగెత్తడం చూశాను, వారు తప్పించుకుంటారేమో అని భయపడ్డాను.” అక్కడ ఉన్న సహచరుడు ఇలా చెబుతున్నాడు. పర్వతం ఎక్కిన తర్వాత వారు పారిపోయి అదృశ్యమవుతారని నేను భయపడ్డాను అని అతను చెప్పాడు. మరల ఇలా తెలిపాడు. “నేను పర్వతాలకు వారి మార్గాన్ని అడ్డుకోవడానికి బాణాలు ప్రయోగించాను, వారు ముందుకు వెళ్ళకుండా భయపెట్టాను, ఆపై నేను వారిని తిరిగి తీసుకవచ్చాను. బందీలలో బాను ఫజారాకు చెందిన ఒక మహిళ పాత తోలు వస్త్రం ధరించి ఉన్నది, ఆమెతో పాటు ఆమె కుమార్తె కూడ ఉన్నది. ఆమే చాలా అందంగా ఉంది. నేను వారిని హజ్రత్ అబూ బకర్ రజి వద్దకు తీసుకెళ్లాను, హజ్రత్ అబూబకర్ రజి ఆమే కుమార్తెను నాకు బహుమతిగా ఇచ్చారు. మేము మదీనాకు తిరిగి వచ్చాము. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ అమ్మాయిని తీసుకొని ఆమేను మక్కాకు పంపించారు. హజ్రత్ అబూబకర్ రజి వారికి బహుమతిగా ఇచ్చారు, కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ అమ్మాయిని తీసుకోని తిరిగి మక్కాకు పంపించారు. మక్కాలో ఖైదు చేయబడిన అనేక మంది ముస్లిం బందీల విడుదల కోసం ఆమెను బదులుగా మక్కాకు పంపారు.” ఈ కథనం సహీ ముస్లింలో వివరించబడింది. **(సహీ ముస్లిం, కితాబుల్-జిహాద్, .......హదీస్ 4573)**

ఈ యుద్ధంలో, ముస్లింల యుద్ధ నినాదం “అమిత్! అమిత్!” హజ్రత్ సలామా ఇబ్న్ అక్వా రజి ఆ రోజు తాను ఏడుగురు వ్యక్తులను చంపానని పేర్కొన్నాడు. మరొక కథనంలో, అతను తొమ్మిది మందిని చంపినట్లు పేర్కొన్నాడు. **(సుబులుల్ హుదా వర్రిషాద్, వాల్యూమ్. 6, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 92)**

మిగిలిన కథనాలు, ఇన్షా-అల్లాహ్, తరువాత ప్రస్తావించబడతాయి.

ఇప్పుడు నేను కొంతమంది మృతులను గురించి ప్రస్తావించాలనుకుంటున్నాను. మొదటి ప్రస్తావన గౌరవనీయులైన తయ్యబ్ అలీ సాహిబ్ బెంగాలి గారిది, వారు ఖాదియన్‌కు చెందిన దర్విష్. వారు డిసెంబర్ 11న 98 సంవత్సరాల వయసులో మరణించారు. **ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.** వారు బంగ్లాదేశ్‌లో జన్మించారు. వారు 1942లో ఢాకాలో అధికారికంగా తన బైఅత్ ఫారమ్‌ను నింపారు మరియు అహ్మదీయత్‌లో చేరగలిగారు. ఆయన 1945లో మొదటి సారిగా జల్సా సలానా ఖాదియన్‌లో పాల్గొనే భాగ్యాన్ని పొందారు మరియు హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజిను కలిసే గౌరవాన్ని పొందారు. వారుతమ హృదయం లో ఖాదియన్ పట్ల చాలా ప్రేమను పెంచుకున్నారు, వారు తన స్వదేశానికి తిరిగి వెళ్ళలేదు. వారు ఖాదియన్‌లో ఉంటూ గ్రామీణ మిషనరీల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులలో రెండు సంవత్సరాలు చదువుకున్నారు. 1947లో విభజన జరిగింది మరియు వారు ఖాడియన్‌లోనే ఉంటానని అభ్యర్థించారు, అది ఆమోదించబడింది.

వారు దర్విష్‌గా ఉన్న సమయంలో, వివిధ ప్రదేశాలలో భద్రతా విధులను నిర్వర్తించగలిగారు. సదర్ అంజుమాన్ అహ్మదియ్య యొక్క వివిధ కార్యాలయాలలో వివిధ హోదాల్లో పనిచేసే అవకాశం వారికి లభించింది. 1955/56లో జమాత్ ఆర్థిక పరిస్థితి దుర్బలంగా ఉండెను మరియు జమాత్ భత్యం ఇవ్వలేకపోవడంతో, తమ కోసం ఆదాయాన్ని సంపాదించుకోవడానికి కొంత పని చేయగలిగే ఏ దర్విష్ అయినా కొంత ఆదాయ వనరులను వెతుక్కోవాలని సదర్ అంజుమాన్ అహ్మదియ్య ఖాదియన్ ప్రకటించింది. ఈ మార్గదర్శకత్వం దృష్ట్యా, వారు దారుల్ మసీహ్ మార్కెట్ వైపు ఒక టీ దుకాణాన్ని తెరిచారు. వారు తరచుగా అతిథులకు మరియు పేదలకు ఉచితంగా టీ అందించేవారు. వారు కేరళకు చెందిన అమీనా సాహిబా అనే విడాకులు పొందిన మహిళను వివాహం చేసుకున్నారు. ఆమెకు ఇప్పటికే ఒక కుమార్తె ఉంది, ఆ కుమార్తెను కూడ వారు పెంచి పోషించారు. కొంతకాలం క్రితం వారికి తీవ్రమైన మోకాళ్ల నొప్పి వచ్చింది, దానివల్ల నడవడం కష్టంగా మారింది. వైద్యులు ఆపరేషన్ చేయించుకోవాలని సూచించారు. అయితే, వారు దానికి అంగీకరించలేదు, బదులుగా, వారు చాలా తీవ్రంగా మరియు విస్తారంగా ప్రార్థనలు చేశారు. వారు ఇలా తెలిపారు. ఒక రాత్రి కల చూశాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వచ్చారు. ఆపై తనకు బాహిష్తి మక్బారా నుండి కొన్ని మూలికలను తీసుకవచ్చి తినిపించారు. ఆ తరువాత, తన మోకాళ్ల నొప్పి నెమ్మదిగా తగ్గిపోయింది మరియు తాను కోరుకున్నట్లుగా, ప్రార్థనల కోసం అక్సా మసీదు మరియు ముబారక్ మసీదుకు క్రమం తప్పకుండా వెళ్లడం ప్రారంభించారు. ఖిలాఫత్‌తో వారికి ప్రగాఢమైన ప్రేమ సంబంధం ఉంది. వారికి క్రీడలంటే చాలా ఆసక్తి ఉండేది. అందువల్ల యువతకు వారితో ప్రత్యేక సంబంధం ఏర్పడింది. వారు క్రీడా రంగాలలో యువకులకు మద్దతు ఇచ్చేవారు. ఇలా, యువత యొక్క నైతిక శిక్షణ కూడా కొనసాగేది.

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి మార్గదర్శకత్వం ప్రకారం, 313 మంది దర్విషెలు ఖాదియన్‌లో ఉన్నారు. వారు మృతి చెందిన దర్విషెలలో చివరి దర్విష్. ఇప్పుడు ఖాదియన్‌లో దర్విష్‌లు ఎవరు లేరు. మరియు ఈరోజు ప్రారంభమైన ఈ ఖాదియాన్ జల్సా కూడ ఎటువంటి దర్విష్ లేకుండా నిర్వహించబడుతున్న మొదటి జల్సా. ఇప్పుడు, ఖాదియన్‌లో నివసిస్తున్న నేటి తరం యువకులు తమ పూర్వీకుల త్యాగాలను, సాంప్రదాయాలను కొనసాగిస్తూ, విధేయత మరియు గౌరవంతో ఖాడియన్‌లో నివసించవలెను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి అలా జీవించు భాగ్యమును కల్పించుగాకా!.

తదుపరి ప్రస్తావన పాకిస్తాన్‌కు చెందిన సదర్ సదర్ అంజుమాన్ అహ్మదియ్య రబ్వాహ్ గారైన మిర్జా ముహమ్మద్ దిన్ నాజ్ సాహిబ్ గారిది. వీరు మిర్జా అహ్మద్ దిన్ సాహిబ్ కుమారుడు. వీరు ఇటీవలే మరణించారు. **ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.** సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, వీరు వసియ్యత్ చేశారు. 1942లో ఒక అహ్మదీ మిత్రుడైన హష్మతుల్లా సాహిబ్ పట్వారీ ప్రచారం వలన అహ్మదీయత్ వీరి తండ్రి ద్వారా వీరి కుటుంబానికి చేరుకున్నది. ముహమ్మద్ దిన్ సాహిబ్ సయ్యద్ అబ్దుల్ హాది సాహిబ్ కుమార్తె సయ్యద్ నుస్రత్ జహాన్ సాహిబాను వివాహం చేసుకున్నారు. వారికి ఒక కుమారుడు జన్మించెను, కాని అతడు యవ్వనంలోనే మరణించాడు. ఆ తర్వాత ఆయన తన మేనల్లుళ్లలో ఒకరిని, మేనకోడళ్లలో ఒకరిని పెంచి, వారిని తన పిల్లలుగా చూసుకున్నారు. ఆయన మేనల్లుడు కూడా అనారోగ్యంతో ఉన్నాడు, అల్లాహ్ అతనిని స్వస్థపరచాలని ప్రార్థించండి. ముహమ్మద్ దీన్ గారు 1965లో జామియా అహ్మదియ్యలో చేరారు. వారు బి.ఎ. పూర్తి చేసి వేరే చోట కూడా పనిచేశారు, ఆ తర్వాత జామియాలో చేరారు. ఆ తర్వాత 1971లో జామియా నుండి ఉత్తీర్ణుడయ్యారు, ఆ తర్వాత వారి మొదటి నియామకం పాకిస్తాన్‌లోనే జరిగింది, ఆ తర్వాత వారు జామియాలో అరబిక్ వ్యాకరణాన్ని బోధించారు. వారు సాహిత్యం, న్యాయశాస్త్రం, చరిత్ర మరియు తసావుఫ్‌ను కూడా బోధించారు. వారు జామియా వైస్ ప్రిన్సిపాల్‌గా కూడా పనిచేశారు. అలా వారు జామియాలో 37 సంవత్సరాలు పనిచేశారు. ఆ తర్వాత వారు అదనపు నజీర్ ఇస్లాహ్-వ-ఇర్షాద్ తాలిముల్ ఖురాన్ మరియు వక్ఫ్-ఎ-అర్జీగా నియమితులయ్యారు. ఆ తర్వాత, 2018లో, నేను వారిని సదర్ సదర్ అంజుమాన్ అహ్మదియ్యగా నియమించాను మరియు వారు తన చివరి శ్వాస వరకు ఈ హోదాలో పని చేశారు.

వారు ఖుద్దాముల్ అహ్మదియ్య మర్కజియ్య మరియు అన్సరుల్లాలలో కూడా వివిధ హోదాల్లో పనిచేశారు. వారు అన్సరుల్లాలోని సఫ్-ఎ-దౌమ్ అధ్యక్షుడిగా కూడా కొనసాగారు. వారు ఖలీద్ మాస పత్రిక మరియు అన్సరుల్లా మాస పత్రికలకు సంపాదకుడిగా కూడా కొనసాగారు. 1994లో, ఒక నెలకు పైగా - నెలన్నర పాటు - దేవుని మార్గంలో ఖైదీగా ఉండే గౌరవం వారికి లభించింది. వారు దారుల్ ఖాజాలోని ఖాజా బోర్డు సభ్యుడిగా పనిచేశారు. మజ్లిస్ ఇఫ్తా సభ్యుడిగా మరియు తద్వీన్ ఫిఖ్ కమిటీ సభ్యుడిగా కూడ పని చేశారు. వారు బయుతుల్ హమ్ద్ కార్యదర్శిగా మరియు అరబిక్ బోర్డు అధ్యక్షుడిగా కూడా పని చేశారు. వారు అరబిక్ భాషలో చాలా ప్రావీణ్యం సంపాదించారు.

వారి జీవిత సారాంశం “అందరిని ప్రేమించుము - ఎవ్వరిని ద్వేషించకు” అని తాను ధృవీకరించగలనని వారి భార్య తెలిపారు.

ఆయన మేనల్లుళ్లలో ఒకరు మిర్జా నాజ్ సాహిబ్ ఇలా తెలిపారు. నాకు బాగా గుర్తున్న విషయం ఏమిటనగా, స్వయముగా మిర్జా నాజ్ గారే ఇలా తెలిపారు. తాను 10 లేదా 12 సంవత్సరాల వయసులో తహజ్జుద్ నమాజ్ చేయడం ప్రారంభించానని, ఇప్పటివరకు, అనారోగ్యంతో ఉండటం మినహా, తహజ్జుద్‌ను నిరంతరం చేసేవాడినని చెప్పారు. అదేవిధంగా, 10 లేదా 11 సంవత్సరాల వయస్సు నుండి ఆం అనారోగ్య కారణాలు లేదా వైద్యులు నివారించిన సమయాలను మినహాయించి మసీదులో సామూహికంగా ప్రార్థనలు చేసేవారు. వాస్తవానికి, అతని బంధువులలో మరొకరు ఇలా తెలిపారు. ఒకసారి నేను వారితో కలిసి ఒక చోట పడుకున్నాను. అది శీతాకాలం, కాబట్టి రాత్రులు చాలా పొడవుగా ఉన్నాయి, ఆ సమయంలో వారు రాత్రిపూట లేచి నాలుగు గంటలు నిరంతరం తహజ్జుద్‌ను చదవడాన్ని నేను చూశాను. శీతాకాలపు రాత్రులలో ప్రతి ఒక్కరు సుదీర్ఘమైన తహజ్జుద్ నమాజ్‌ను చదవాలని వారు చెప్పినట్లుగా చెప్పారు. మృతుడు మిర్జా సాహిబ్ ఇతనికి మామ అవుతాడు. రెండు రకాతుల తహజ్జుద్‌ను గూర్చి, తాను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మాగారి కాలం నుండే చదువుతున్నట్లుగా

తెలిపారు. ఆ నాటి నుండి నేటి వరకు నిరంతరం తహజ్జుద్ నమాజ్‌ను చదువుతూ వస్తున్నారు.

వారు యు.కే జల్సాలో పాల్గొనడం కోసం ఇక్కడికి వచ్చేవారు మరియు అతను నన్ను ఇక్కడ కలిసినప్పుడల్లా గొప్ప నిజాయితీ మరియు విధేయతను వ్యక్తపరిచే వారు. వారి కళ్ళలో ప్రేమ మరియు ఆప్యాయతతో నిండి ఉన్నట్లు ఎల్లప్పుడూ కనిపించేది. వారిలో అద్భుతమైన విధేయత ప్రామాణికం కనిపించేది. వారు ఇక్కడ ఉన్నప్పుడు ఎవరైనా వారిని ఆహ్వానిస్తే, వర్తమాన ఖలీఫా వెనుక సామూహికంగా ప్రార్థనలు చేయాలనే షరతు పెట్టేవారు. ఆ సమయానికి ముందే అతన్ని తిరిగి తీసుకురాగలిగితే, అతను వారితో వెళ్ళేవారు లేకపోతే, వెళ్ళేవారు కాదు.

వారి సోదరుడు ముష్తాక్ బేగ్ సాహిబ్ ఇక్కడ యు.కే నివసిస్తున్నాడు అతను ఇలా తెలిపాడు. "నా సోదరుడు మా తండ్రి కోరిక మేరకు తన జీవితాన్ని ఇస్లాం అహ్మదీయత్ సేవ కోసం అంకితం చేశాడు మరియు అతను తన చివరి శ్వాస వరకు ఆ విధిని నెరవేర్చాడు. ఉన్నత విద్యను పొందిన తర్వాత తన జీవితాన్ని అంకితం చేయాలనుకున్నందున అతను తన బి ఏ చదువును పూర్తి చేశాడు. జామియా నుండి పట్టభద్రుడయ్యాక, ఈజిప్టులోని ఒక విశ్వవిద్యాలయం అతనికి ఉన్నత పదవిని ఇచ్చింది మరియు అతనికి మంచి జీతం ఇస్తామని చెప్పారు. అయితే, అతను అల్లాహ్ కొరకు తన జీవితాన్ని అంకితం చేశానని చెప్పి ఆ ప్రతిపాదనను తిరస్కరించాడు." ఇది ఒక మిషనరీకి 40 రూపాయలు భత్యం ఇచ్చే సమయంలో జరిగింది, మరియు దానిని గడపడం కష్టం.

జామియా అహ్మదియ్య రబ్వా ప్రిన్సిపాల్ ముబాషిర్ అయ్యాజ్ సాహిబ్ మృతుడు విధులను నిర్వర్తించడంలో ఉన్న బాధ్యతాయుత భావాన్ని వివరించే ఒక సంఘటన గురించి రాశారు. "మేము రెండవ లేదా మూడవ సంవత్సరంలో ఉన్నామని నాకు గుర్తుంది, మరియు నాజ్ సాహిబ్ మాకు అరబిక్ నేర్పించేవారు. ఆ సమయంలో, అతని సోదరిలో ఒకరు అనారోగ్యంతో ఉన్నారు, బహుశా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు, మరియు వైద్యులు ఆశ వదులుకున్నారు. ఆ సోదరి వారితో పాటు జామియా సముదాయపు గృహాలలోనే ఉండేవారు. ఒక రోజు, ఆమెకు రక్త మార్పిడి అవసరం వచ్చింది. వారు రక్తపు బాటిల్‌ను అమర్చి మా తరగతికి బోధించడానికి వచ్చారు. ఆ సమయంలో ఆమె పరిస్థితి తీవ్రంగా ఉన్నప్పటికీ, వారు తరగతిని వదులుకోలేదు. వారఋ తరగతికి బోధిస్తున్నప్పుడు ఒక బంధువు వచ్చి తరగతి గది వెలుపల నిలబడి వారికి ఫోన్ చేశాడు. నాజ్ సాహిబ్ వెళ్లి బంధువు చెప్పేది విని, ఆపై మాకు బోధించడం కొనసాగించడానికి తిరిగి వచ్చారు. తరగతి సమయంలో, కొన్ని విచారకరమైన పద్యాలతో కూడిన ఒక నిర్దిష్ట అరబిక్ పద్యం ఉందని నాకు గుర్తుంది. నాజ్ సాహిబ్ ఆ పద్యాలను చదువుతున్నప్పుడు, వారి గొంతు మూగపోయింది మరియు వారి కళ్ళు కన్నీళ్ళతో నిండాయి. ఆ సమయంలో, మేము చాలా ఆశ్చర్యపోయాము ఎందుకంటే నాజ్ సాహిబ్ చాలా ధైర్యవంతుడు, కాబట్టి వారు ఎందుకు అంత భావోద్వేగానికి గురయ్యారు? అని ఆలోచించాము. అయినప్పటికీ, వారు మొత్తం పీరియడ్‌ను చాలాగొప్పగా బోధించారు. తరగతి ముగిసిన తర్వాత, త్వరగా నేరుగా ఇంటికి వెళ్ళారు. తరువాత, తరగతి గది వెలుపల అతనితో మాట్లాడటానికి వచ్చి తన సోదరి పరిస్థితి విషమంగా ఉందని అతనికి తెలియజేయడానికి వచ్చిన వ్యక్తి వారి బంధువు అని తెలుసుకున్నాము. ఈ తెలిసినప్పటికీ, నాజ్ సాహిబ్ తన విధికి ప్రాధాన్యత ఇచ్చి ఇంటికి వెళ్ళే ముందు తరగతిని పూర్తి చేశారు. ఆ తరువాత త్వరలోనే, వారి సోదరి మరణించింది."

వారు గొప్ప సుగుణాలను కలిగిన వ్యక్తి, మరియు తన జీవితాన్ని అంకితం చేస్తానని చేసిన ప్రతిజ్ఞకు నిజమైన న్యాయం చేశారు. ఖిలాఫత్ సంస్థ పట్ల వారికి అపారమైన ప్రేమ మరియు విధేయతలు ఉన్నాయి. అల్లాహ్ వారిని కరుణించుగాకా!. వారిని మన్నించుగాకా! మరియు వారి స్థాయిని పెంచును గాకా!.

తదుపరి ప్రస్తావన తుర్క్‌మెనిస్తాన్‌లోని అహ్మదీయ జమాత్ జాతీయ అధ్యక్షుడు గౌరవనీయులైన అక్మురత్ ఖాకీవ్ సాహిబ్ గారిది. వారు ఇటీవలే మరణించారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్.

డాక్టర్ అబ్దుల్ అలీమ్ సాహిబ్ మరియు రావిల్ బుఖారీవ్ సాహిబ్ ద్వారా మృతుడికి జమాత్ తో పరిచయం ఏర్పడింది. వారి ఉమ్మడి ప్రయత్నాల ద్వారానే మృతుడు బైఅత్ చేశారు. వారి తబ్లీగ్ ప్రయత్నాల ద్వారా, ఆయన తన హృదయంలో అహ్మదీయత్ ను అంగీకరించారు కానీ అధికారికంగా బైఅత్ చేయలేదు. 2010 లో, ఆయన మొదటిసారి జల్సా సలానాలో పాల్గొన్నారు మరియు నన్ను కూడా కలిశారు. ఆ తరువాత, ఆయన అంతర్జాతీయ బైఅత్ వేడుకలో పాల్గొన్నారు మరియు వర్తమాన ఖలీఫా చేతుల మీదుగా బైఅత్ చేస్తున్నందుకు సంతోషించారు.

ఈ విషయాన్ని తెలియజేసే వ్యక్తి ఇలా తెలిపాడు. బైఅత్ పదాలు పఠిస్తున్నప్పుడు, అక్మురత్ ఖాకీవ్ సాహిబ్ ముఖంలో అతని నిజాయితీ, విధేయత మరియు బలమైన విశ్వాసం కారణంగా భావాలు మారిపోయాయి. కొంతకాలం క్రితం వారితో సరదాగా మాట్లాడుతున్న వ్యక్తి ఇతనే అని నమ్మలేనంతగా అతని ముఖం మారిపోయింది. కొన్ని సంవత్సరాల క్రితం, అతను పవిత్ర ఖురాన్‌ను తుర్క్‌మెన్ భాషలోకి అనువదించే పని ప్రారంభించాడు, దానిని అతను గత సంవత్సరం పూర్తి చేశాడు. గత సంవత్సరం యు.కే లో జరిగిన జల్సా సలానాకు హాజరైన తర్వాత, అతను నా నుండి ఎక్కువ కాలం యు.కేలో ఉండటానికి అనుమతి తీసుకున్నాడు మరియు నా నుండి అనుమతి పొందిన తర్వాత, అతను ఇక్కడే ఉన్నాడు. తన బసలో, ప్రార్థనలు చేయడంలో సమయపాలన పాటించడానికి అతను ప్రత్యేక ప్రయత్నం చేశాడు. అదనంగా, సెంట్రల్ రష్యన్ డెస్క్ సహాయంతో, అతను ఖురాన్ అనువాదాన్ని ప్రచురించడంలో కూడా పనిచేశాడు.

అక్మురత్ సాహిబ్ తుర్క్‌మెనిస్తాన్ నుండి వచ్చిన మొదటి అహ్మదీ మాత్రమే కాదు, అతను మరణించే వరకు తుర్క్‌మెనిస్తాన్‌లో అహ్మదీయ జమాత్ జాతీయ అధ్యక్షుడిగా పనిచేసిన గౌరవాన్ని కూడా పొందాడు. తన ఇంటర్వ్యూలలో ఒకదానిలో, అతను ఇలా అన్నాడు, "నేను ముస్లింగా జన్మించాను, కానీ పేరుకు మాత్రమే ముస్లిం. అది సోవియట్ యూనియన్ కాలం, మరియు నేను కూడా కమ్యూనిజానికి మద్దతుదారుడిని. అయితే, కొన్ని ఇస్లామిక్ విలువలు మనలో భద్రపరచబడ్డాయి. నేను గణితాన్ని అభ్యసించాను, కానీ ప్రాథమికంగా, నేను ఎల్లప్పుడూ దేవుడి కోసం వెతుకుతూనే ఉన్నాను. ఏ దేవుడు? అల్లాహ్ లేదా మరొరా? అది వేరే ప్రశ్న, కానీ నేను దేవుడి కోసం వెతుకుతున్నాను." అతను ఇంకా మాట్లాడుతూ, తనకు అరబిక్‌లో ఖురాన్‌లోని కొన్ని సూక్తులు కూడ తెలుసని పేర్కొన్నాడు. తన తండ్రి మరణానంతరం, అతనికి ఒక కల వచ్చింది, అందులో ఒక గౌరవనీయమైన వ్యక్తి కనిపించాడు, చాలా తెల్లటి దుస్తులు ధరించి, అతనిని వర్ణించలేనంత తెల్లగా ఉన్నాడు. గౌరవనీయమైన వ్యక్తి ఒక చేత్తో సైగ చేసి, ఒక్క మాట కూడా మాట్లాడకుండా దగ్గరకు రమ్మని ఆహ్వానించాడు. అతను అతనిని తన వైపుకు రమ్మని ఆహ్వానించాడు. ఇది 2001లో జరిగిందని అతను పేర్కొన్నాడు. తరువాత, రావిల్ సాహిబ్ మరియు డాక్టర్ అలీమ్ సాహిబ్ బోధన ద్వారా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగమనం గురించి తెలుసుకున్నాడు మరియు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిత్రాన్ని అతనికి చూపించడం జరిగింది. ఆ చిత్రాన్ని చూసిన తర్వాత, అతను తన కలలో వచ్చిన వ్యక్తి తనను తన వైపుకు ఆహ్వానిస్తున్నాడని గ్రహించాడు మరియు అదే అతన్ని అహ్మదీయత్‌ను అంగీకరించడానికి దారితీసింది. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా, అతను 2010 లో అధికారికంగా బైఅత్ చేశారు. మరల ఇలా తెలిపాడు. నాలో కదిలాడే భావోద్వేగాలు మాటలకు అతీతమైనవి. అహ్మదీయత్ నాకు తెచ్చిన వెలుగు నేను ఇప్పుడు వ్యక్తపరచగల మాటల కంటే నా హృదయం చాలా లోతుగా అనుభూతి చెందుతుంది" అని ఆయన వ్యక్తపరిచారు.

ఆయన గొప్ప నిజాయితీ మరియు విధేయత కలిగిన వ్యక్తి, మరియు ప్రతి ఉపన్యాసం మరియు ప్రసంగాన్ని తన మనస్సు మరియు ఆత్మ పరంగా అర్థం చేసుకున్నారని ఆయన చెప్పారు. వాటిని తాను చాలా శ్రద్ధగా వింటానని, వాటిని గుర్తుంచుకోగలనని, "ప్రపంచం యొక్క మనుగడ మరియు ప్రపంచంలో సమాన హక్కుల ఏర్పాటు అహ్మదీయ జమాత్‌తో ముడిపడి ఉందని నేను నమ్ముతున్నాను" అని ఆయన అన్నారు.

గత సంవత్సరం జల్సా కోసం యు.కే లో ఉండాలనే ఆయన నిర్ణయం అంత సులభం కాదని ఆయన పేర్కొన్నారు. తుర్క్‌మెనిస్తాన్‌లోని తన ఇంట్లో ఒక వివాహం జరిగిందని, బంధువులందరూ హాజరైనారని, కుటుంబ పెద్దగా, తాను అక్కడ ఉండాలని భావించానని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆ సమయంలో ఖురాన్‌ను తుర్క్‌మెన్‌లోకి అనువదించే పనిని ఆయన మరింత ముఖ్యమైనదిగా భావించారు. పవిత్ర ఖురాన్‌కు సేవ చేయడం ఆయన అత్యున్నత ప్రాధాన్యత. అల్లాహ్ ఆయనపై దయ చూపాలి, ఆయనకు క్షమాపణ ప్రసాదించాలి మరియు ఆయన స్థాయిని పెంచాలి. అల్లాహ్ వారి పిల్లలకు కూడా అహ్మదీయత్‌ను స్వీకరించి, దాని ప్రకారం నడుచుకునే సామర్థ్యాన్ని ప్రసాదించుగాకా!, ఒకవేళ ఇప్పటి వారు బైఅత్ చేయకపోయినచో.

నమాజ్ తరువాత వీరి జనాజ నమాజ్‌లను చదివించుతాను.

**(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 10 జనవరి 2025, పేజి 2-7)**

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం

## హజ్రత్ ఉమర్ రజి యల్లాహ్ గారి జీవిత చరిత్ర.

అనుచరుల ప్రారంభజీవితం, వారు ఇస్లాంను స్వీకరించిన తరువాత వారిలో ఏర్పడిన విప్లవాత్మక స్థితులను గూర్చి ప్రస్తావించుతూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు హజ్రత్ ఉమర్ రజి కు చెందిన ఒక ఉదాహరణను ఇచ్చారు. ఈ ఉదాహరణను నేను ఇంతకు ముందే తెలిపాను. కాని ఇక్కడ కూడ ఈ ప్రస్తావనలో భాగంగా తెలుపుదును. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: అనుచరులు ఏ విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులుగా మారినారు, ఏ విధముగా గొప్ప గొప్ప స్థాయిలను పొందారో చూడండి. ఏదో విధముగా ప్రయత్నించారో చూడండి. వాస్తవానికి వారు సాధారణ ప్రజలే, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణశత్రువులు. హుజూర్ (స)ను దూషించేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత రెండవ ఖలీఫాగా ఎన్నకోబడిన హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు ప్రారంభంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శత్రువే. హుజూర్ (స)ను హతమార్చుటకు ఇంట్లో నుండి బయటికి వచ్చినవారే. మార్గ మధ్యలో ఒక వ్యక్తి కలిసి ఎక్కడి వెళుృచున్నావు? అని అడిగాడు. అందుకు ఉమర్ రజి ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హతమార్చుటకు అని సమాధానం ఇచ్చాడు. అందుకు ఆ వ్యక్తి మరల ముందు నీ సోదరి మరియు బావను హతమార్చుము, వారు ఇస్లాంను స్వీకరించారు, ఆ తరువాత ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హతమార్చుదువు అని అన్నాడు. ఈ విషయం విన్ని కోపంతో రగులుతూ తమ సోదరి ఇంటికి చేరుకున్నాడు. ముందుకు వెళ్ళి చూడగా తలుపులు మూసి ఉన్నాయి. ఒక వ్యక్తి పవిత్ర ఖుర్ఆన్‌ను వినిపిస్తున్నాడు. వారి సోదరి మరియు బావ వింటున్నారు. అప్పటి వరకు పరదా ఆదేశం అవతరించలేదు. " అందుకే ఆ అనుచరుడు ఇంటిలోపల కూర్చున్నాడు. " హజ్రత్ ఉమర్ రజి తలుపు కొట్టాడు. తలుపులు తెరువని అన్నాడు. వారి పిలుపు విని లోపల ఉన్నవారికి చంపివేస్తాడని భయం పట్టుకున్నది. అందుకే వారు తలుపులు తెరువలేదు. హజ్రత్ ఉమర్ రజి ఒకవేళ మీరు తలుపులు తెరువనిచో నేనే తలుపులను బద్దలు కొట్టుకొని వస్తాను అని అన్నాడు. అప్పుడు వారు ఖుర్ఆన్ కరీంను వినిపించే వ్యక్తిని దాచి పెట్టారు. బావ కూడ దాచుకున్నాడు. కేవలం వారి సోదరి మాత్రమే ముందుకు వచ్చితలుపులు తెరిచింది. హజ్రత్ ఉమర్ రజి ఇంట్లో ఏమి చేస్తున్నారు?, మీకు ఏదో వినిపిస్తున్న వ్యక్తి ఎవరో చెప్పండి? అని అడిగాడు. వారి సోదరి భయంతో మాటనుదాట వేయుటకు ప్రయత్నించినది. హజ్రత్ ఉమర్ రజి వెంటనే మీరు చదువుచున్న దానిని నాకు కూడవినిపించండి అని అన్నాడు. వారి సోదరి ఇలా అన్నది: మీరు దానిని అవమాన పరుస్తారు. కావున మా ప్రాణాలు పోయిన సరే మేము వినిపించము అని సమాధానం ఇచ్చింది. అప్పుడు ఉమర్ లేదు లేదు నేను అవమాన పర్చను అని వాగ్దానం చేస్తున్నాను అని తెలిపాడు. " అనగా పవిత్ర ఖుర్ఆన్‌ను అవమానించను అని అన్నాడు. " అప్పుడు వారి సోదరిఖుర్ఆన్ కరీంను చదివి వినిపించింది. వినడంతోనే హజ్రత్ ఉమర్ రజి ఏడ్చినాడు. వడి వడిగా నడుస్తూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకున్నారు. ఖడ్గం చేతిలో ఉన్నఇ. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమర్ ను చూసి ఉమర్ ఎప్పటి వరకు ఇలా వెంబడిస్తావు? అని అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ ఏడ్చినాడు. ఆపై ఇలా అన్నాడు. మిమ్ములను చంపడానికి వచ్చాను. కాని నేను బలైపోతున్నాను అని అన్నాడు.

మొత్తానికి సారంశమేమనగా, ఈ విషయం పూర్తి వివరణాత్మకముగా గతంలో వినిపించడం జరిగింది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: " మొదటి స్థితి నుండి వారు అభివృద్ధిని సాధించారు. మరల ఈ అనుచరులే గతంలో మధ్యపానంను సేవించేవారు. పరస్పరం తగాద పడేవారు." ఇతర అనుచరులను గూర్చి ప్రస్తావించు తున్నారు. " ఇతర అనేక రకాలైన బలహీనతలు వారిలో ఉండేవి. కాని ఎప్పుడైతే వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వీకరించారో, ధర్మం కొరకు ధైర్యంతో ముందుకు వచ్చారో, కేవలం వారు ఒక్కరే ఉన్నత స్థాయిని చేరుకోకుండా ఇతరులను కూడ ఉన్నత స్థాయికి చేరుటకు కారకులైనారు. వారు జన్మతా: అనుచరులు కాదు. సాధారణ ప్రజలవలే వీరు కూడ ఉండేవారు. కాని వారు ఆచరించి చూపారు. ధైర్యాన్ని ప్రదర్శించారు. కావున నేడు కూడ మనం ఈ విధముగా నడుచుకున్నచో మనం కూడ అనుచరులు కాగలము. " (ఔరతోం క దీన్ సే వాఖిఫియత్ హెూనా జరూరీ హై, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 4, పుట 38-39)

హజ్రత్ ఉమర్ రజియొక్క దైవభీతి ఏ విధముగా ఉండేది?. ఈ ఆంశంను గూర్చిన కథనాలు ఇలా గలవు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. ఒకవేళ ఫరాత్ నది తీరాన ఒక మేక కూడ ఏలాంటి కారణం లేకుండా మృతి చెందినచో దానిని గూర్చిఅల్లాహ్ తాలా ప్రళయ దినమున నన్ను ప్రశ్నించును అనే భయం నాలో ఉన్నది. (సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ఇబ్నుల్ జోజి, పుట 140, ప్రచురణ అల్ మిస్రియతుల్ అజ్‌హర్)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. ఒకవేళ ఫరాత్ నది తీరాన ఒక ఒంటె నిర్ధాక్ష్యముగా మరణించినను దానిని గూర్చి అల్లాహ్ ప్రశ్నించును అనే భయం నాలో ఉన్నది. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 232, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా తెలిపారు: ఒకరోజు నేను హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి కలసి బయటికి వెళ్ళాము. అలా వారు ఒక తోటలోకి వెళ్ళారు. నా మరియు వారి మధ్యలో ఒక గోడ అడ్డుగా ఉన్నది. వారు రజి తోటలోపల ఉన్నారు. ఆ సమయంలో వారు ఇలా అంటూ ఉండగా నేను విన్నాను. వావా ఓ ఖత్తాబ్ కుమారుడా!. నీవు అమీరుల్ మోమినీన్‌వు. అల్లాహ్ ప్రమాణం!. నీవు తప్పకుండా అల్లాహ్‌కు భయపడుము. లేనిచో నీవు తప్పకుండా శిక్షించబడుదువు. ( మోత ఇమాం మాలిక్, కితాబుల్ కలామ్ వల్ అయినతు వత్తఖా బాబ్ మా జాఅ ఫిత్తఖా, పుట 601, కథనము సంఖ్య 1867, మక్తబ దారుల్ ఫికర్ బెహ్‌రూత్)

హజ్రత్ ఉమర్ రజి వంగరంపై ఈ పదాలు లిఖించబడి ఉన్నాయి. కఫా బిల్ మౌతి వాఇజన్ యా ఉమరు అనగా ఓ ఉమర్! వాయిజ్ కావడానికి మరణం ఒక్కటి చాలును. (అల్ ఇస్తియాబ్ ఫి మాఅరుఫతుస్సహాబ బెహ్‌రూత్, సంపుటి 3, పుట 236, బాబ్ హర్ఫుల్ అయిన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002) అనగా ఒకవేళ మానవుడు మరణాన్ని గుర్తుంచుకున్నచో అదే హితబోద చేయుటకు సరిపడును. తమ పరిస్థితులను చక్కదిద్దుకొనుటకు ఈ ఆంశమే చాలును.

అబ్దుల్లాహ్ బిన్ షద్దాద్ ఇలా తెలిపారు: నేను హజ్రత్ ఉమర్ రజి ఎక్కిళ్ళను విన్నాను. నేను చివరి వరుసలో ఉన్నాను. వారు ఈ సూక్తిని పఠిస్తున్నారు. ఇన్నమా అష్కూ బస్సి వ హుజ్‌ని ఇలల్లాహి. (యూసూఫ్: 87) అనగా నేను తన బాధను, దు:ఖాన్ని కేవలం అల్లాహ్ సన్నిధిలోనే వినిపించుకుంటాను. (సహి బుఖారి, కితాబుల్ అజాన్, బాబ్ ఇజ బకాల్ ఇమాముస్సలాతి)

ఈ కథనాన్ని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ రహ్మాహుల్లాహ్ గారు తమ ఒక జుమా ప్రసంగంలో వినిపించారు. ఈ కథనానికి చెందిన కొంత వివరణను తమ పదాలలో కూడ ఈవిధముగా వినిపించారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ షద్దాద్ ఇలా తెలిపారు. హజ్రత్ ఉమర్ రజి ఒకసారి నమాజ్‌ను చదివిస్తున్నారు. నేను చివరి వరుసలో ఉన్నాను. కాని హజ్రత్ ఉమర్ రజి దు:ఖము నాకు వినిపిస్తున్నది. వారు ఈ సూక్తిని పఠిస్తున్నారు. ఇన్నమా అష్కూ బస్సి వ హుజ్‌ని ఇల ల్లాహి (యూసూఫ్: 87) నేను అల్లాహ్ సన్నిధిలోనే నా బాధను, దు:ఖాన్ని వెల్లబుచ్చుకుంటాను. ఇతరుల ముందు వెల్లబుచ్చుకోవలసిన అవసరం నాకు లేదు. కావున ఎవరైతే దైవ ద్యానంలో నిమగ్నమై ఉంటారో వారు తమ దు:ఖాన్ని, బాధను వెల్లబోసుకోవడానికి వారికి దేవుడు తప్ప మరొకరి జ్ఞాపకం రాదు. అక్కడే వారు

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



తమ బాధను తెలికగా చేసుకుంటారు. ఈ కథనాన్ని ఉల్లేఖించువారు ఇలా తెలిపారు. చివరి వరుసలో ఉన్నాను. అక్కడికి కూడ హ(జత్ ఉమర్ రజి యదలో ఉన్న బాధతతోకూడిన ఆహకారాలు వినిపించసాగాయి.

(ఖుత్బాతే తాహిర్, సంపుటి 13, పుట 248-249)

హ(జత్ ఉమర్ రజి గతంలో సేవ చేసినవారిని, త్యాగాలు చేసిన వారిని ఏ విధముగా సత్కరించేవారో తెల్పు కొన్ని కథనాలు గలవు. సఅలబ బిన్ అబూ మాలిక్ ఇలా తెలిపారు. హ(జత్ ఉమర్ బిన్ఖత్తాబ్ రజియల్లాహ్ అన్హు మదీనాకు చెందిన మహిళలలో కొందరికి దుపట్టాలు పంచిపెట్టారు. చాలా ఖరీదైన దుపట్టాలు వచ్చాయి. వాటిలో నుండి ఒక దుపట్టా మిగిలిపోయింది. వారి వద్ద ఉన్నటు వంటి వారిలో ఒకరు ఇలా విన్నవించుకున్నారు. ఓ అమీరుల్ మోమినీన్! మీరు దీనిని మీ వద్ద ఉన్నటు వంటి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కుమార్తేకు ఇవ్వండి. అనగా హ (జత్ అలీ రజి కుమార్తే హ(జత్ ఉమ్మే కుల్సూమ్కు . హ(జత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. ఉమ్మే సలీత్ ఎక్కువ అర్హూరాలు. కాదు అన్నారు. ఉమ్మే సలీత్ అందుకు ఎక్కువ అర్హూరాలు అని తెలిపారు. హ(జత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. హ(జత్ ఉమ్మే సలీత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేసిన అన్సార్ మహిళలో ఒకరు. వారు ఉహద్ యుద్ధంలో మా కోసం నీటి సంచులను మోసుకొని వచ్చారు అని హ(జత్ ఉమర్ రజి అన్నారు. (సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ జికర్ ఉమ్మే సలీత్, హదీస్ 4071)

మరల త్యాగాలు చేయువారి త్యాగాలను గౌరవిస్తూ సత్కరించిన అంశంను గూర్చిన కథనాలు ఈ విధముగా గలవు. జైద్ బిన్ అస్లం తన తండ్రిని ఆధారం చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు. నేను ఒకసారి హ(జత్ ఉమర్ రజియల్లాహ్ అన్హుతో కలిసి సంతకు వెళ్ళాను. హ(జత్ ఉమర్ రజిను ఒక యువతి వచ్చికలిసి, ఓ అమీరుల్ మోమినీన్! నా భర్త చనిపోయాడు. చిన్న చిన్న పిల్లలు ఉన్నారు. అల్లాహ్ ప్రమాణం! మేక తొంటి కూడ మాకు దొరకడం లేదు. వారికి వ్యవసాయ భూమి లేదు, పాలిచ్చే గేదలు లేవు. ఆకలి వలన ఆ పిల్లలు చనిపోతారనే భయం పట్టుకున్నది. నేను ఖుఫాఫ్ బిన్ ఈమా ఘిఫార్ కుమార్తెను. నా తండ్రి హుదేబియాలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా ఉన్నారు అని హ(జత్ ఉమర్ రజి తెల్పినది. హ(జత్ ఉమర్ రజి ఆమే మాటలను వింటూ అక్కడే నిలిచున్నారు. ముందుకు వెళ్ళలేదు. హ(జత్ ఉమర్ రజి ఇలా అన్నారు. ఎంత దగ్గరి బంధుత్వం. ఆ తరువాత హ(జత్ ఉమర్ రజి తిరిగి వెళ్ళి ఇంట్లో ఉన్నటు వంటి ఒక బలమైన ఒంటెను తీసుకొని దానిపై రెండు బస్తాల ధాన్యమును, వాటి మధ్యలో సంవత్సరానికి సరిపడ ధనమును, దుస్తువులను తీసుకొని వచ్చారు. ఆ ఒంటె ముక్కు త్రాడును ఆ మహిళ చేతికి ఇస్తూ, దీనిని తీసుకొని వెళ్ళుము. ఇవి పూర్తి కాక ముందే అల్లాహ్ తాలా మీకు అధికముగా అనుగ్రహించును అని అన్నాడు. ఒక వ్యక్తి ఓ అమీరుల్ మోమినీన్! మీరు ఆ మహిళ చాల ఎక్కువగా ఇచ్చారనుకుంటున్నాను అని అన్నాడు. హ(జత్ ఉమర్ రజి ఇలా అన్నాడు నీ తల్లి నిన్ను పోగోట్టుకొను గాకా!, అనగా కోపంను ప్రదర్శించారు. అల్లాహ్ ప్రమాణం! నేను ఆ మహిళ యొక్క తండ్రిని, సోదరుడిని ఇప్పుడు కూడ కళ్ళ ముందే చూస్తున్నాను. వారు చాలా రోజుల వరకు ఒక కోటను ముట్టడి చేశారు. చివరికి దానిని వారు జయించారు.ఆ తరువాత ఉదయం వేళ మేము వారి ఇరువురి భాగాలను మా మధ్యలో పంచిపెట్టాము. అనగా ఆ కోటను ఆ ఇరువురు జయించారు. కాని యుద్ధ సంపదను మాత్రం ముసల్మానులందరికి పంచి పెట్టారు. ఒక విధముగా చూసినచో మేము వారిసంపదను కూడ పంచిపెట్టుకున్నాము. (సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ ఘజ్వతుల్ హుదేబియా, హదీస్ 4160-4161) మొత్తానికి ఈ కారణం చేత ఆ మహిళ సహాయం పొందుటకు అర్హూరాలు అగును.

వృద్దులు, వికలాంగులు, మరియు నిస్సహాయ మహిళల, ప్రజల అవసరాలను ఏ విధముగాతీర్చేవారు తెలుయజేయు కథనము ఒకటి గలదు. హ(జత్ తల్హా రజి ఇలా ఉల్లేఖించారు. ఒకసారి హ(జత్ ఉమర్ రజి రాత్రి వేళ బాగా చీకటి పడిన తరువాత ఇంటి నుండి బయటికి వస్తుండగా హ(జత్ తల్హా చూశారు. హ(జత్ ఉమర్ రజి ఒక ఇంట్లోకి వెళ్ళారు, ఆ తరువాత రెండవ ఇంట్లోకి వెళ్ళారు. ఉదయం వరకు హ(జత్ ఉమర్ రజి ఒక్కొక్క ఇంటికి వెళ్ళుతూనే వచ్చారు. అక్కడ ఒక ఆంధురాలైన వృద్ధురాలు కూర్చొని యున్నది. హ(జత్ తల్హా రజి ఆమెను అడిగి తెలుసుకున్నాడు. రాత్రి మీ ఇంటికి వచ్చిన వ్యక్తి ఏం పని చేశాడు?. ఆ వృద్దురాలు ఈ విధముగా సమాధానం ఇచ్చింది. అతడు చాలా కాలం నుండి నాకు సేవ చేసేవాడు. నా పనిలో నాకు చేదోడుగా ఉండేవాడు. నా మలినాలను శుభ్రం చేసేవారు. ఇది విని హ(జత్ తల్హా రజి సిగ్గుతో తనను తాను ఇలా అనుకున్నాడు. ఓ తల్హా! నీ తల్లి నిన్ను కోల్పోవుగాకా!. ఎంత విచారకరమైన విషయం. నీవు ఉమర్ రజి తప్పులను అన్వేషించుటకు బయలుదేరినావు. కాని ఇక్కడ వ్యవహారము మరోక విధముగా ఉన్నది. (సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ఇబ్నే జూజి పుట 58, ప్రచురణ అల్ మిస్రియతు అల్ అజ్హర్) పాలకులకు సేవచేయు ఒక గొప్ప ప్రామాణికంను హ(జత్ ఉమర్ రజి నెలకొల్పారు.

హ(జత్ ఉమర్ రజి ప్రజల అవసరాలను, మహిళల, పిల్లల అవసరాలను తీర్చునట్టి కథనాలు చాలా అధికముగా గలవు. వారి దైవభీతి తో వారి అవసరాలను పూర్తి చేసేవారు. ఎంతగానో ఆందోళన చెందేవారు. వారు రజి ఒకరి అవసరం పూర్తి కాలేదని వారు గ్రహించినప్పుడు, అట్టి వ్యక్తి తన రాజ్యంలో ఉన్నచో చాలా అధికముగా ఆందోళన చెందేవారు. కొన్ని ఉదాహరణలను నేను గత జుమా ప్రసంగంలో కూడ తెలియజేశాను. ఉదా॥ ఏ విధముగా ఒక సందర్భములో అర్ధరాత్రి వేళ ఒక మహిళను పిల్లలు ఏడ్వడానికి గల కారణాన్ని తెలుసుకోగా, ఆ మహిళ ఉమర్ రజి పాలు త్రాగే పిల్లల కోసం ప్రత్యేకమైన రేషన్ ఇవ్వడం లేదు. అందుకే నేను ఈ పిల్లవాడికి అన్నం తినిపించడం అలవాటు చేయడం కోసం పాలు ఇవ్వడం లేదు. కావున ఆకలితో ఏడుస్తున్నాడు అని సమాధానం ఇచ్చింది. ఈ విషయం తెలుసుకొని హ(జత్ ఉమర్ రజి చాలా ఆందోళనకు గురైనారు. వెంటనే భోజన సంబంధిత సామాగ్రిని, నగదును అందించారు. ఆ తరువాత జన్మించిన పిల్లలకు కూడ రేషన్ లభిస్తుందని ప్రకటన చేశారు. (అల్ బిదాయతు, వన్నిహాయతు,లి ఇబ్నే కసీర్, సంపుటి 10, పుట 185-186, ప్రచురణ దారుల్ హిజర్ 1997)

అదే విధముగా మరొక సందర్భములో ఒక బాటసారి మహిళ చుట్టు ప్రక్కల బస చేసింది. తినడానికి కూడ ఏమియు లేకుండెను. వారి పిల్లలు కూడ ఆకలితో ఏడుస్తున్నారు. ఉమర్ రజికు ఈ విషయం తెలియగానే కలత చెందుతూ వెంటనే స్టోర్ నుండి తినుబంధారాలు మరియు నగదును తీసుకొని వారికి అందించారు. స్వయముగా వంటలు వండి, వారికి వడ్డించి, పిల్లలు భుజించిన తరువాత చిరునవ్వు చిందించే వరకు వారు ఆందోళన చెందుతూనే ఉన్నారు. ఆ తరువాతనే వారు తిరిగి వెళ్ళారు. ( తారీఖే తబ్రీ, లి ఇబ్నే జరీర్, సంపుటి 5, పుట 62,... ప్రచురణ దారుల్ ఫికర్ బెహ్రూత్ 1998).

హ(జత్ ముస్లేహ్ మౌవూద్ రజిఈ విధముగా తెల్పుచున్నారు: " హ(జత్ ఉమర్ రజిను చూడండి. వారి ప్రభావం, అధికారం వలన ఒకవైపు ప్రపంచపు గొప్ప గొప్ప రాజులే వణికి పోతుండేవారు. ఖైసర్ మరియు కిస్రాల సామ్రజ్యాలు కూడ వణికిపోతుండేవి. కాని రెండవ వైపు ఆంధాకారపు చీకటిలో వారు రజి ఒక గ్రామీణ మహిళ పిల్లలు ఆకలితో ఉండడాన్ని చూసి హ(జత్ ఉమర్ రజి వంటిగొప్ప వ్యక్తిత్వంగల వారు ఆందోళనకు గురికాసాగారు. వారు స్వయముగా తమ వీపుపై పిండి బస్తాలను ఎత్తుకొని, నెయ్యి డబ్బాను తన చేతితో పట్టుకొని వారి వద్దకు చేరుకున్నారు. స్వయముగా భోజనం వండి పిల్లలకు వడ్డించేంత వరకు, ఆ తరువాత ప్రశాంతముగా నిద్రించే వరకు వారు రజి అక్కడి నుండి రాలేదు. '8 (సేరే రుహాని, (6) అన్వారుల్ ఉలూమ్, సంపుటి 22, పుట 596)

మరొక కథనము హ(జత్ ఇబ్నే ఉమర్ రజి ఉల్లేఖించారు. హ(జత్ ఉమర్ రజి సాయంత్రం వేళ మదీనాకు చేరుకున్న తరువాత ప్రజల నుండి వేరుగా ఉండేవారు. తద్వారా వారి పరిస్థితులు తెలియవచ్చునని భావించేవారు. అనగా ఆ బృందం నుండి వేరుగా ఉండేవారు. మరోవైపు వెళ్ళేవారు. తద్వార ప్రజల సమస్యలను తెలుసుకునేవారు. ఈ క్రమంలోనే వారు ఒక వృద్ధురాలి ముందు నుండి వెళు

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

్ళచున్నారు. ఆమే తన గుడారంలో ఉన్నది. వారు రజి ఆ వృద్ధురాలిని మంచి చెడులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఆ వృద్ధురాలు ఇలా అన్నది. ఓ వ్యక్తి ఉమర్ రజి ఏమి చేశాడు?. వారు రజి ఇలా అన్నారు. వారు అక్కడే ఉన్నారు కదా! సాయంత్రం వేళ వచ్చారు కదా! అప్పుడు ఆ మహిళ ఇలా అన్నది. అల్లాహ్ తాలా అతనికి నా తరుపున ఎలాంటి ప్రతిఫలమును అందించకుండా ఉండును గాకా!. వారు రజి ఇలా అన్నారు. ఎంత దుశ్చర్య!. ఎందుకు?.అనగా నీవు ఎందుకు అలా అంటున్నావు?. ఆ వృద్ధురాలు ఇలా అన్నది. అతడు ఖలీఫాగా నియమించడిన నాటి నుండి నేటి వరకు అతని నుండి నాకు ఎలాంటి బహుమానం లభించలేదు. దీనార్ గాని దిర్హం గాని అందలేదు. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు: ఎంతటి విచారకరం!. ఉమర్‌కు నీ గురించి ఎలా తెలుస్తుంది?. ఆ వృద్ధురాలికి వారే హజ్రత్ ఉమర్ రజి అనే విషయం తెలియదు. నిజానికి నీవు చాల దూరంలో ఉన్నావు. దూరముగా, అడవికి సమీపంలో ఉంటున్నావు. ఆ వృద్ధురాలు మరల ఈ విధముగా తెలిపింది. సుబ్‌హానల్లాహ్! ఆ మహిళ సుబ్‌హానల్లాహ్ అని పలికింది. ఒకరు ప్రజలపై పర్యవేక్షడిగా నియమించబడినప్పుడు అతనికి తూర్పు, పడమరలలో ఉత్తర దక్షిణాలలో ఏమి ఉన్నదో తెలియక పోవడం ఎంత విచిత్రం. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి ఏడుస్తూ ఆ వృద్ధురాలి వైపు శ్రద్ధతో చూశారు. ఆపై ఇలా అన్నారు. ఓ ఉమర్ ! ఓ ఉమర్ ! ఎంత మంది ఇలా వాగ్దానలు చేయు వారు ఉన్నారో కదా!. ప్రతి ఒక్కరు నీ కన్న ఎక్కువ ధార్మిక అవగాహనను కల్గియున్నారు. ఓ ఉమర్. ఆ తరువాత హజ్రత్ ఉమర్ ఆ మహిళతో ఇలా అన్నారు. నీవు నీకు జరిగిన అన్యాయాన్ని ఎంతకు అమ్ముకోగలవు?. నేను అతనిని నరకం నుండి కాపాడాలను కుంటున్నాను. అనగా హజ్రత్ ఉమర్‌రజిను నరకం నుండి కాపాడాలను కుంటున్నాను. కావున నీకు జరిగిన అన్యాయానికి ఎంత పరిహారమును కోరుకుంటున్నావు? అని అడిగారు. ఆ మహిళ నీవు నాతో ఆటలు ఆడకుము. అల్లాహ్ నిన్ను కరుణించుగాకా!. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇది ఆట కాదు అని తెల్పి, పదే పదే అభ్యర్ధించారు. చివరికి ఆ అన్యాయానికి పరిహారంగా 25దీనార్‌లు తీసుకొనుటకు అంగీకరించినది. వారి మధ్య సంభాషణలు జరుగుతుండగానే హజ్రత్ అలీ బిన్ అబూతాలిబ్ రజి మరియు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్‌లు వచ్చారు. వారి ఇరువురు రావడంతో అస్సలాము అలైక యా అమీరుల్ మోమినీన్ అని సలాం చేశారు. ఆ పదాలను వినడంతోనే ఆ మహిళ తన చేతులను తన తలపై పెట్టుకున్నది. దేవుడు నాకు మేలు చేయును గాకా! అని దుఆ చేసుకున్నది. నేను అమీరుల్ మోమినీన్‌ను గురించి వారి ముందే చెడుగా మాట్లాడానా?. అమీరుల్ మోమినీన్ ఆ మహిళతో ఇలా అన్నారు. నీ తప్పేమి లేదు. అల్లాహ్ నిన్ను కనికరించుగాకా!. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి ఒప్పందం రాసుకోవడానికి ఒక తోలు ముక్కను తెప్పించారు. కాని దొరకలేదు. అందుకని తాను కప్పుకున్న దుప్పటి నుండి ఒక కొనను చింపి ఒప్పందం వ్రాసుకున్నారు. బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం. ఉమర్ మరియు ఫలాన మహిళ మధ్య కుదుర్చుకుంటున్న ఒప్పందం ఇది. నేను ఖలీఫాగా నియమించబడిన నాటి నుండి నేటి వరకు ఆ మహిళకు జరిగిన అన్యాయాన్ని 25 దీనారులకు ఆ మహిళ నుండి కొనుగోలు చేశాను. ఒకవేళ ఆ మహిళ ప్రళయ దినమున అల్లాహ్ ముందు నిలబడి దావా చేసినచో నాకు అట్టి దావాకు ఎలాంటి సంబంధం ఉండదు. అలీ బిన్ అబూ తాలిబ్ మరియు అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజిలు సాక్షి సంతకాలు చేశారు. ఆ ఒప్పందాన్ని హజ్రత్ అలీ రజికు అప్పగిస్తూ ఇలా అన్నారు. ఒకవేళ నేను నీ కంటే ముందుగా ఈ ప్రపంచం నుండి వెళ్ళినచో ఈ ఒప్పందాన్ని నాతో పాటు సమాధి చేయగలరు. (ఇజాలతుల్ ఖుఫాఅ అన్ ఖులఫాఅ అనువాదం సంపుటి 3, పుట 246-278, మనాకిబ్ ఫారూఖ్ ఆజం, ప్రచురణ ఖదీమి కుతుబ్ ఖానా కరాచి)

పిల్లలకు వివాహ సంబంధాలు చూడడానికి ఎలాంటి ప్రామాణికంను చూడాలి. నేటి రోజులలో పెద్ద పెద్ద, గొప్ప గొప్ప ప్రామాణికాలను ఏర్పాటు చేసుకోవడాన్ని మనం చూస్తున్నాము. కాని హజ్రత్ ఉమర్ రజి ప్రామాణికం ఏమిటి?. ఈ అంశాన్ని తెలియజేయు కథనాలు ఇలా గలవు. హజ్రత్ ఉమ్మే సల్మా రజి ఇలా ఉల్లేఖించారు. వీరు హజ్రత్ ఉమర్ రజితో స్వతంత్రతను పొందారు. సాధారణ రాత్రుల వలే ఒక రాత్రి నేను అమీరుల్ మోమినీన్‌తో పాటు మదీనా చుట్టు ప్రక్కల పర్యటించ సాగాము. ఆ పర్యటణలో అమీరుల్ మోమినీన్ కొన్ని ఘడియల కొరకు అనగా కొంత సమయం కొరకు విశ్రాంతి తీసుకోవడం కోసం ఒక గోడ ప్రక్కకు కూర్చున్నారు. అది ఒకరి ఇంటి గోడ. ఆ గోడను ఆనుకొని కూర్చున్నారు. ఆ సమయంలో వారి రజికి వినిపించినది. ఆ ఇంట్లో ఒక వృద్ధురాలు తన కుమార్తెతో ఇలా అంటున్నది. లే లేచి పాలలో నీళ్ళు కలుపు. అందుకు ఆ కుమార్తె ఇలా సమాధానం ఇచ్చినది. నీకు తెలియదా? పాలలో ఎవరు కూడ నీళ్ళు కలుపకూడదని అమీరుల్ మోమినీన్ ప్రకటన చేయించారు కదా!. అందుకు ఆ తల్లి ఇప్పుడు అమీరుల్ మోమినీన్ మన వద్ద లేడు, వారి ప్రకటన మన వద్ద లేదు అని సమాధానం ఇచ్చింది. అందుకు ఆ కుమార్తె అల్లాహ్ ప్రమాణం! వారి ముందు మనం విధేయతను ప్రదర్శిస్తూ, వారి లేని సమయంలో అవిధేయతను పాటించడం మనకు భావ్యం కాదు అని తెల్పినది. హజ్రత్ ఉమర్ రజి ఆ సమాధానంను విని చాలా సంతోషించారు. తనకు తోడుగా ఉన్న వ్యక్తితో ఓ అస్లం! ఈ ఇంటికి ఒక గుర్తు పెట్టుము. ఈ ఇంటి గుమ్మానికి ఒక గుర్తుపెట్టుము అని ఆదేశించారు. మరుసటి రోజు ఉమర్ రజి ఒకరిని పంపించి, ఆ యువతిని తన కుమారుడైన ఆసింకు ఇచ్చి వివాహం చేయు సందేశాన్ని పంపించారు. ఆ యువతి నిజాయితి, పవిత్రతను చూసి తన కుమారుడితో వివాహం జరిపించారు. వారి ద్వారా ఆసింకు ఒక కుమార్తె జన్మించినది. హజ్రత్ ఉమర్ బిన్ అబ్దుల్ అజీజ్ ఆ కుమార్తె సంతానానికి చెందిన వారే. (ఇజాఇజాలతుల్ ఖుఫాఅ అన్ ఖులఫాఅ అనువాదం సంపుటి 3, పుట 281-282, మనాకిబ్ ఫారూఖ్ ఆజం, ప్రచురణ ఖదీమి కుతుబ్ ఖానా కరాచి).

మరొక కథనములో ఈ విధముగా గలదు. సల్మా ఇలా ఉల్లేఖించారు. ఒకసారి నేను వీధిలో నడుస్తున్నాను. హజ్రత్ ఉమర్ రజి కూడ తన ఏదో పనిపై వస్తున్నారు. వారి రజి చేతిలో ఒక కొరడా ఉన్నది. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. ఓ సల్మా! వీధిలో ప్రక్కకు జరిగి నడువుము. ఆపై మెల్ళగా నన్ను కొరడాతో కొట్టారు. కాని ఆ కొరడా నా చొక్కా అంచుకు తగిలినది. నేను మధ్య మార్గం నుండి తప్పుకున్నాను. ఉమర్ రజి కూడ మౌనంగా ఉండిపోయారు. అలా సంవత్సరం గడిచి పోయింది. ఆ తరువాత మరొసారి హజ్రత్ ఉమర్‌రజి నాకు వీధిలో కనిపించారు. వారు రజి ఇలా అన్నారు. ఓ సల్మా! ఈ సంవత్సరం హజ్‌కు వెళ్ళాలనే కోరిక ఉన్నదా? అందుకు నేను ఓ అమీరుల్ మోమినీన్ ఉన్నది అని సమాధానం ఇచ్చాను. ఉమర్ రజినా చేతిని పట్టుకొని తమ ఇంటికి తీసుకవెళ్ళారు. ఒక సంచిలో నుండి 600ల దిర్హములను నాకు ఇచ్చారు. ఆపై ఇలా అన్నారు. ఓ సల్మా! ఈ నగదును నీ అవసరాల కోసం ఖర్చు చేసుకొనుము. ఈ నగదు ఒక సంవత్సరం క్రితం నిన్ను నేను కొరడాతో కొట్టిన దానికి పరిహారం అని అన్నారు. సల్మా ఇలా అన్నారు. నేను ఇలా విన్నవించుకున్నాను. అల్లాహ్ ప్రమాణం! అమీరుల్ మోమినీన్ నేను ఈ విషయాన్ని మర్చిపోయాను. ఈ రోజు మీరు దానిని గుర్తు చేశారు. (సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్, ఇబ్నుల్ జూజిం పుట 98, ప్రచురణ అల్ మిస్రియ్యతుల్ అజ్‌హర్)

హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు కూడ సంతలో ధరలు ఎలా ఉన్నవి? అని పర్యవేక్షించేవారు. ఆయా ధరల వలన ఏ నగరవాసునికి ఎలాంటి నష్టం వాటిల్లకూడదని చూసేవారు. ఈ క్రమంలోనే ఒక కథనము గలదు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: క్రయవిక్రయాలు చిన్నా భిన్నం కాకుండా చూసుకోవడం కూడ నగర వాసుల హక్కులలో ఒకటి. ఇస్లాం ధర్మము ఈ హక్కును విస్మరించలేదనే విషయాన్ని మనం చూస్తూనే ఉన్నాము. ఈ క్రమంలోనే ఇస్లాం ధరలను పెంచి అధిక రేట్లకు విక్రయించు పద్ధతిని నిరోదించినది. అదే విధముగా ఇతరులకు నష్టం కల్గించుటకు, వారి వ్యాపారాలను నష్టపర్చుటకు ధరలను తగ్గించడం

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

**అహ్‌దీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

వంటివి చేయడాన్ని నివారించినది."ఈ రోజులలో మార్కెట్‌లలో ఇలాగే జరుగుతున్నది."ఒకసారి మదీనాలో ఒక వ్యక్తి ఎంత తక్కువ ధరకు ద్రాక్షను విక్రయిస్తున్నాడనగా ఆ ధరకు ఇతర వ్యాపారులు విక్రయించలేరు. హజ్రత్ ఉమర్ రజి అక్కడి నుండి వెళ్ళుచూ ఆ వ్యక్తిని మందలించాడు. ఎందుకనగా అలా చేసినచో ఇతర వ్యాపారులకు నష్టం వాటిల్లుతుంది. మొత్తానికి ఇస్లాం ధరలను పెంచడాన్ని, ధరలను తగ్గించడాన్ని అడ్డుకున్నది. తద్వారా ప్రజలకుగాని, వ్యాపారులకు గాని ఎలాంటి నష్టం వాటిల్ల కూడదనేది లక్ష్యం."

(తఫ్సీరే కబీర్, సంపుటి 10, పుట 307)

ఆమిర్ ఇలా ఉల్లేఖించారు: ఒక వ్యక్తి ఉమర్ వద్దకు వచ్చిఇలా విన్నవించుకున్నాడు. నాకు ఒక కూతురు ఉండేది. మూర్ఖత్వపు కాలంలో నేను ఆ కుమార్తెను ప్రాణాలతోనే సమాధి చేశాను. కాని ఆ తరువాత నేను ప్రాణాలు పోవడానికి ముందే మరల బయటికి తీశాను. ఆమే ఇస్లాంను స్వీకరించినప్పుడు ఆమేపై అల్లాహ్ వైపు నుండి హద్దు వేయబడింది. తప్పుడు పని చేసినందున శిక్షపడింది. అందుకుని ఆమే ఆత్మహత్య చేసుకోవడానికి ఒక కత్తిని తీసుకున్నది. ఆమే కొన్ని నరాలను కోసుకున్నది. నేను ఆమేకు వైద్యం చేయించాను. ఫలితముగా ఆమే ఆరోగ్యం కుదుట పడింది. ఆ తరువాత ఆమే ప్రాయశ్చిత్తం చేసుకున్నది. ఓ అమీరుల్ మోమినీన్! ఇప్పుడు ఆ అమ్మాయికి పెళ్ళి సంబంధాలు వస్తున్నాయి. వివాహం చేయమని నన్ను అడుగుతున్నారు. నేను ఆమే గత జీవితాన్ని గూర్చి వారికి తెలియజేయాలా? వద్దా?. ఆమే గత జీవితాన్ని చెప్పాలా వద్దా?. ఆమేకు ఏం జరిగింది?. ఆమే తన జీవితాన్ని ఏం చేసుకున్నది? అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. అల్లాహ్ తాలా ఆమే తప్పిదాలను కప్పిపుచ్చాడు. అలాంటప్పుడు నీవు దానిని బహిర్గతం చేస్తావా? అల్లాహ్ ప్రమాణం! ఒకవేళ నీవు ఆమేగత జీవితం నుగూర్చి ఎవరికైన చెప్పినచో నగరవాసులందరి ముందు నీకు గుణపాఠం చెబుతాను. ఆమే వివాహం ఒక పవిత్రమైన ముసల్మాను మహిళగా వివాహం జరిపించుము అని అన్నారు. (తఫ్సీరే తబ్రీ, భాగం 6, మాయిదా అధ్యాయం, పుట 127, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి అత్తబిఅతుల్ ఉలా 2001) గత విషయాలను వదిలి వేయండి.

తావూన్ అమ్వాస్ బారి నుండి ప్రజల ప్రాణాలను కాపాడు విషయంలో హజ్రత్ ఉమర్ రజికు ఎంత చింతన కల్గియుండేదో? తెలియజేయు కథనాలు ఈ విధముగా గలవు. రమ్లా మరియు బైతుల్ ముఖద్దస్ మధ్యలో ఆరు మైళ్ళ దూరంలో ఒక లోయ ఉన్నది. ఆ లోయ పేరు అమ్వాస్. చారిత్రక గ్రంథాలలో ఈ విధముగా గలదు. ఇక్కడి నుండే

వ్యాపించినది. సిరియా లో వ్యాపించినది. అందుకే దానికి తావూన్ అమ్వాస్ అని నామకరణం చేశారు. ఈ వ్యాధి వలన సిరియాలో చాలా మంది మరణించారు. కొందరి దృష్టిలో 25వేల మంది మరణించినట్లు గలదు. హిజ్రి 17వ సంవత్సరం లో హజ్రత్ ఉమర్ రజి మదీనా నుండి సిరియాకు బయలు దేరినారు. సర్ఘ్ ప్రాంతానికి చేరుకొని సేనాధిపతులను కలిసారు. సర్ఘ్ కూడ సిరియా మరియు హిజాజ్ ప్రాంతాల సరిహద్దులో ఉన్నటు వంటి తబూక్ అనే ఒక లోయకు చెందిన నగరం. అమ్వాస్‌లో తావూన్ వ్యాపించిన విషయం హజ్రత్ ఉమర్ రజికు తెలియజేశారు. కావున వారు రజి సలహాలు సంప్రదింపుల తరువాత తిరిగి వచ్చారు. ఈ ప్రయాణానికి చెందిన వివరణాత్మక అంశాలు బుఖారికి చెందిన ఒక కథనములో గలవు. గతంలో కూడ ఈ కథనమును ఒక సందర్భమున ప్రస్తావించడం జరిగింది. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి సర్ఘ్ ప్రాంతానికి చేరుకోగా, సైన్యపు సేనాధిపతి అయినా హజ్రత్ ఉబైదుల్లాహ్ మరియు వారి మిత్రులు హజ్రత్ ఉమర్ రజిను కలిసారు. వారు సిరియాలో తావూన్ వ్యాపిస్తున్న విషయాన్ని హజ్రత్ ఉమర్ రజికు తెలియజేశారు. హజ్రత్ ఉమర్ రజి సలహాలు సేకరించుటకు ప్రారంభ కాలపు ముహాజిర్లను ఆహ్వానించారు. హజ్రత్ ఉమర్ రజి వారితో చర్చించారు. కాని ఆ ముహాజిర్లలో విభేదాలు తలెత్తాయి. కొందరు వెనుదిరిగి వెళ్ళిపోకూడదని వాదించగా, మరి కొందరు ఈ సైన్యంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఉన్నారు. కావున వారు ఈ వ్యాధికి గురికాకుండా కాపాడుకోవలసిన బాధ్యత మనపై ఉన్నదని వాదించారు. హజ్రత్ ఉమర్ రజి ముహాజిర్లను పంపించారు, ఆపై అన్సార్‌లను పిలిపించారు. వారితో కూడ చర్చించారు. అన్సార్‌లు కూడ ముహాజిర్ల వలే భిన్నాభిప్రాయాలను వ్యక్త పరిచారు. హజ్రత్ ఉమర్ రజి వారిని కూడ పంపించారు. ఆపై మక్కా విజయ సందర్భంలో ఇస్లాంను స్వీకరించి మదీనాకు వచ్చినటు వంటి వృద్ధ ఖురైషులను పిలిపించారు. వారు ముక్త కంఠంతో ఒకే సలహాను ఇచ్చారు. వారందరిని తీసుకొని వెనుదిరిగి పొమ్ము, వ్యాధి వ్యాపిస్తున్న ప్రాంతానికి ప్రజలను తీసుకొని వెళ్ళకుము. హజ్రత్ ఉమర్ రజి వెనుదిరిగి వెళ్ళుటకు ప్రకటన చేయించారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఆ సమయంలో ఈ విధముగా ప్రశ్నించారు. దేవుని ప్రత్యేక ధర్మచట్టం నుండి పారిపోవడం సాధ్యమేనా?. హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూఉబైదహ్ రజితో ఇలా అన్నారు. ఓ అబూ ఉబైదహ్! నీవు మరెవరైన ఈ ప్రశ్న అడిగినచో బాగుండేది. హాఁ మేము అల్లాహ్ యొక్క ప్రత్యేక చట్టం నుండి పారిపోతు అల్లాహ్ యొక్క మరొక చట్టం వైపు చేరుకోబోతున్నాము.

ఒకవేళ నీ వద్ద ఒంటెలు ఉన్నచో నీవు వాటిని తీసుకొని ఒక వైపు ఎండు గడ్డి, మరో వైపు పచ్చి గడ్డి ఉన్నటు వంటి కంచెకు తీసుకొని వెళ్ళి నీవు వాటిని పచ్చి గడ్డి వద్ద మేపినా అది దైవ చట్టమే అవుతుంది. ఒకవేళ ఎండు గడ్డి వద్ద మేపినా కూడ అది దైవ చట్టమే అవుతుంది. కథకుడు మరల ఇలా తెలిపాడు: అంతలోనే హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి కూడ వచ్చారు. వారు తమ ఇతర కర్తవ్యంలో నిమగ్నం కావడం వలన ముందుగా రాలేకపోయారు. ఈ సమస్యకు నా వద్ద పరిష్కారం ఉన్నదని అని అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుచుండగా నేను విన్నాను. ఏ ప్రాంతంలోనైన ఏదేని వ్యాధి ప్రభలినట్టు మీకు తెలిసినచో మీరు అప్రాంతానికి వెళ్ళకండి. ఒకవేళ మీరు ఉన్నటువంటి ప్రాంతంలోనే ఆ వ్యాధి ప్రభలుచున్నచో మీరు ఆ ప్రాంతాన్ని వీడి ఇతర ప్రాంతాలకు పరుగులు తీయవద్దు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అక్కడి నుండి తిరిగి వెళ్ళిపోయారు. (సహి బుఖారి కితాబుల్ త్తిబ్, బాబ్ మా యుజ్‌కర్ ఫి త్తావూన్, హదీస్ సంఖ్య 5729) ( అత్తభ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 214-215, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్‌రూత్ 1990) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 4, పుట 177-178, సంపుటి 3, పుట 239, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్‌రూత్)

హజ్రత్ ఉమర్ రజి మదీనా నుండి వచ్చారు. ఇంకా వ్యాధి వ్యాపిస్తున్న ప్రాంతానికి చేరుకోలేదు. అందుకే వారు తమ తోడు ఉన్నవారందరిని తీసుకొని వెనుకకు వచ్చారు. కాని హజ్రత్ అబూ ఉబైదుల్లాహ్ రజి సైన్యానికి సైన్యాధిపతి, చాలా కాలం నుండి అక్కడే ఉన్నారు కావున వారు రజి మరియు ముస్లిం సైన్యం తిరిగి తావూన్ వ్యాపించిన ప్రాంతాలకు తిరిగి వెళ్ళారు. వారు ఎక్కడైతే ఉండేవారో అక్కడికే వెళ్ళారు. మదీనా చేరుకున్న తరువాత హజ్రత్‌ఉమర్ రజి సిరియా దేశ ముసల్మానులను గూర్చి వారిని తావూన్ నుండి ఎలా కాపాడాలి అని ఆలోచించసాగారు.

ప్రత్యేకించి హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూ ఉబైదహ్ రజిను గూర్చి చాలా చింతించారు. ఒకరోజు హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబూ ఉబైదహ్‌కు ఒక లేఖ వ్రాసారు. నాకు మీతో ఒక ముఖ్యమైన పని ఉన్నది. కావున ఈ లేఖ అందడంతోనే మీరు వెంటనే బయలుదేరి రండి అని ఆదేశించారు. ఒకవేళ ఈ లేఖ రాత్రి వేళ అందినచో ఉదయం వరకు వేచి చూడకుము. ఒకవేళ ఉదయం వేళ అందినచో రాత్రి వరకు వేచి ఉండకుము. హజ్రత్ అబూ ఉబైదహ్‌తో హజ్రత్ ఉమర్‌రజికు అంతటి ప్రేమ ఉండేది. హజ్రత్ అబూ ఉబైదహ్ ఆ లేఖను చదవడంతోనే ఇలా అన్నారు. నేను అమీరుల్ మోమినీన్ అవసరంను గూర్చి తెలుసుకున్నాను. అల్లాహ్ హజ్రత్ ఉమర్ రజిను కరుణించుగాకా!. వారు అంతరించిపోయేదానిని కాపాడాలనుకుంటున్నారు. అనగా నాకు ఏం జరుగబోతుందో అల్లాహ్ కు తెలుసు. అబూ ఉబైదహ్ రజి ఈ విధముగా ఆలోచించారు. ఆ తరువాత ఆ లేఖకు సమాధానం వ్రాసి పంపారు. ఓ అమీరుల్ మోమినీన్! నేను మీ ఉద్దేశాన్ని తెలుసుకున్నాను. నన్ను పిలువకండి. ఇక్కడే ఉండనీయండి. నేను ముస్లిం సైనికులలో ఒక సైనికుడిని. దైవ నిర్ణయం మేరకు జరుగును. నేను వారిని ఎలా వదిలి రాగలను?. హజ్రత్ ఉమర్ రజి ఆ లేఖను చదివి ఎక్కి ఎక్కి పడి ఏడ్చారు. ఎదురుగా కూర్చున్న వారు ఓ అమీరుల్ మోమినీన్! హజ్రత్ అబూ ఉబైదహ్ రజి మరణించారా? అని అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి లేదు. కాని బహుశా అదే జరుగువచ్చును అని సమాధానం ఇచ్చారు. (సీర అల్లామా నబ్లా సంపుటి1, పుట18-19, అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్, అర్రిసాలతుల్ ఆలమియ్యత్ దిమిష్కస్ 2014)

హజ్రత్ ఉమర్ రజి అనుభవజ్ఞులైన అనుచరులతో సలహా సంప్రదింపులు సేకరించిన తరువాత హజ్రత్ అబూ ఉబైదహ్ రజికు ఒక లేఖ వ్రాసారు. మీరు ప్రజలను తీసుకొని నషీబ్ ప్రాంతాల వైపు బయలు దేరండి. ఏదేని ఎత్తైన, ప్రశాంత వంతమైన ప్రాంతాలకు వెళ్ళండి. క్రింది ప్రాంతాల కంటే ఎత్తైన ప్రాంతాలు, పర్వత ప్రాంతాలకు వెళ్ళిపోండి. అక్కడ స్వచ్ఛమైన గాలులు వీస్తుంటాయి. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఈ ఆదేశాన్ని గూర్చి ఆలోచిస్తున్న తరుణంలోనే తావూన్

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 12-19 JUN 2025, Issue No 24-25.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

వారికి వ్యాపించినది. తద్వారా వారు మృతి చెందారు. హ॥జ్రత్ అబూ ఉబైదహ్ రజి తన ప్రతినిధిగా హ॥జ్రత్ ముఆజ్ బిన్‌జబల్ రజిను నియమించారు. కాని వారు కూడ తావూన్ దాటికి మృతి చెందారు. హ॥జ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి తమ ప్రతినిధిగా హ॥జ్రత్ అమర్ బిన్ ఆస్ రజిను నియమించారు. వారు రజి ఒక ప్రసంగం చేశారు. ఈ వ్యాధి వ్యాపించడం ప్రారంభించినచో మంటల వలే వ్యాపిస్తుంది. కావున పర్వతాలలో దాచుకొని మీ ప్రాణాలను కాపాడుకోండి. మీరు వారిని తీసుకొని అక్కడి నుండి బయలు దేరండి. పర్వతాలు, గుట్టలపైకి వెళ్ళిపోండి. చివరికి కొంత కాలం తరువాత వ్యాధి తీవ్రత తగ్గిపోయింది. అలా నెమ్మది నెమ్మదిగా పూర్తిగా మాయమైపోయింది. హ॥జ్రత్ ఉమర్ రజికు హ॥జ్రత్ అమర్ బిన్ ఆస్ రజి ప్రసంగంను గూర్చి తెలియగా, ఆ ప్రసంగాన్ని ఇష్టపడడమే గాకుండా, హ॥జ్రత్ అబూ ఉబైదహ్ రజికు పంపిన ఆదేశాలను ఆచరించునట్లు ఆదేశాలు జారి చేశారు.

(సయ్యిదినా హ॥జ్రత్ ఉమర్ ఫారూఖ్ ఆజం, ముహమ్మద్ హుసైన్ హైకల్, అనువాదం పుట 413, ఇస్లామీయ కుతుబ్ ఖానా, లాహోర్).

హ॥జ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జ్రాహ్ రజి కాకుండా హ॥జ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి, హ॥జ్రత్ యజీద్ బిన్ అబూ సుఫ్యాన్ రజి, హ॥జ్రత్ హారిస్ బిన్ హష్షామ్ రజి మరియు హ॥జ్ సుహైల్ బిన్ అమర్ రజి, హ॥జ్రత్ ఉత్బా బిన్ సుహైల్ రజి వారితో పాటు మరి కొందరు ప్రముఖులు ఆ మహమ్మారికి గురై మృతి చెందారు.

(తారీఖే తబ్రీ, సంపుటి 2, పుట 487, హిజ్రి 17వ సంవత్సరం. దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)

తావూన్ అమ్వాస్ నుండి తిరిగి వచ్చిన విషయాన్ని గూర్చి హ॥జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ విధముగా ప్రస్తావించారు. వారు ఇలా తెలిపారు: " సిరియాలో యుద్ధాలు జరుగుతున్న తరుణంలో అక్కడ తావూన్ వ్యాపించింది. హ॥జ్రత్ ఉమర్ రజి స్వయముగా అక్కడికి బయలు దేరినారు. అక్కడికి చేరుకొని ప్రజల సలహాల మేరకు ముసల్మానులను కాపాడుటకు తగిన చర్యలు తీసుకోవచ్చని భావించారు. కాని అప్పటికే వ్యాధి తీవ్రత పెరిగిపోయింది. కావున మీరు ఇక్కడ ఉ ండడం మంచిది కాదు, మదీనాకు తిరిగి వెళ్ళండి అని అనుచరులు సలహాలు ఇచ్చారు. హ॥జ్రత్ ఉమర్ రజి తిరుగు ప్రయాణం చేస్తున్నప్పుడు హ॥జ్రత్ అబూ ఉ బైదహ్ రజి అఫిరారన్ మిన్ ఖదరిల్లాహి? మీరు అల్లాహ్ చట్టం నుండి పారిపోతున్నారా? అనఅ అడిగారు. అందుకు హ॥జ్రత్ ఉమర్‌రజి వెంటనే సమాధానం ఇచ్చారు. నఅమ్ నఫ్రు మిన్ ఖదరిల్లాహి ఇలా ఖదరిల్లాహి హా౦ మేము అల్లాహ్ తాలా చట్టం నుండి మరొక చట్టం వైపు పరుగెడుతున్నాము. మొత్తానికి ప్రాపంచిక సాధనాలను పూర్తిగా వదిలి వేయడం సరికాదు. ప్రాపంచిక సాధనాలను ధార్మికతకు అనుగుణముగా మార్చుకోవాలి."

( అల్లాహ్ తాలా సే సచ్చా అవుర్ హఖీఖీ తాఅల్లుక్ ఖాయిమ్ కర్నేమేహి హమారి కామియాబి హై. అన్వారుల్ ఉలూమ్, సంపుటి 21, పుట 104)

హ॥జ్రత్ ఉమర్ రజి దుఆలు స్వీకరించబడు అంశాలను గూర్చి కొన్ని కథనాలు గలవు. హ॥జ్రత్ ఖవ్వాత్ బిన్ జుబైర్ రజి ఇలా తెలిపారు. హ॥జ్రత్ ఉ మర్ రజి ఖిలాఫత్ కాలంలో ప్రజలు కరువు కాటకాలను చూశారు. హ॥జ్రత్ ఉ మర్ రజి ప్రజలతో కలసి బయటికి వచ్చారు. వారికి రెండు రకాతుల నమాజ్ వర్షం కోసం చదువించారు. ఆ తరువాత తమ దుప్పటిని తమ భుజాలపై వేసుకున్నారు. దుప్పటి కుడి అంచును తమ ఎడమ భుజంపై వేసుకున్నారు. దుప్పటి ఎడమ అంచును తమ కుడి భుజంపై వేసుకున్నారు. అనగా చుట్టుకున్నారు. ఆ తరువాత తమ చేతులను దుఆ కొరకు పైకి ఎత్తినారు. ఇలా దుఆ చేశారు. అల్లాహుమ్మ ఇన్నా నస్తఫ్ ఫిరుక వ నస్తస్కీక ఓ అల్లాహ్! వైభవంతుడా! నిశ్చయముగా మేము నిన్ను క్షమాపణాలు కోరుచున్నాము. వర్షం కోసం అభ్యర్థిస్తున్నాను. వారు ఇంకా దుఆ చేస్తునే ఉన్నారు. ఆ ప్రాంతం నుండి ఇంకా లేచి నిలబడలేదు. వర్షం కురవడం మొదలైనది. కథకుడు మరల ఇలా తెలిపారు. మా గ్రామీణ ప్రాంత ప్రజలు హ॥జ్రత్ ఉమర్ రజి వద్దకు వచ్చి ఇలా విన్నవించుకున్నారు. ఓ అమీరుల్ మోమినీన్! ఫలాన ఫలాన రోజు మేము ఎడారులలో ఉన్నాము. మేఘాలు మమ్ము కమ్ముకున్నాయి. వాటిలో నుండి ఒక శబ్దాన్ని మేము విన్నాము. ఓ అబూ హఫ్స్! వర్షం ద్వారా నీకు సహాయం వచ్చింది. ఓ అబూ హఫ్స్! వర్షం ద్వారా నీకు సహాయం వచ్చింది.

(కంజులుల్ ఆమాల్, సంపుటి 4, భాగం 8, హదీస్ 23533, కితాబు స్వలాత్, భాగం 7, బాబ్ స్వలాతుల్ ఇస్తిస్కా ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2004)

హ॥జ్రత్ ఉమర్ రజి మరొక దుఆ స్వీకరించబడి నైలు నది ప్రవహించు విషయమును గూర్చి ఇలా గలదు. నైలు నది ఎండిపోయినప్పుడు ఇస్లాం కంటే ముందు అక్కడి ప్రజలు దానిని కొనసాగించడం కోసం ఒక ఆచారాన్ని పాటించేవారు. ఆ ఆచారం ఎంత వరకు ప్రభావం చూపుతుందో, చూపదో అల్లాహ్‌కే తెలుసును. కాని ఇస్లాం స్వీకరించిన తరువాత ఆ ఆచారాన్ని అంతం చేశారు. ఆ ఆచారాన్ని అంతం చేయడానికి జరిగిన ఘటనను ఖైస్ బిన్ హజ్జాజ్ ఇలా ఉల్లేఖించారు. ఈజిప్ట్‌ను జయించిన రోజులలో అక్కడి ప్రజలు ఒక ఇస్లామేతర మాసంలో ఒక రోజు హ॥జ్రత్ అమర్ బిన్ ఆస్ రజి వద్దకు వచ్చి ఇలా విన్నవించుకున్నారు. ఓ అమీర్! మా నైలు నది కోసం ఒక సాంప్రదాయం గలదు. దానిని పాటించనిచో అది ప్రవహించదు. హ॥జ్రత్ ఆమర్ రజి ఆ ఆచారం ఏమిటి? అని అడిగారు. వారు ఇలా తెలిపారు. ఈ మాసపు 11 రాత్రులు గడిచిన తరువాతమేము ఒక కన్యను వారి తల్లిదండ్రుల అనుమతితో వారి సమక్షంలోనే వారికి నూతన వస్త్రా అలంకరణ చేస్తూ, ఆభరణాలను తొడిగించి, ఆ కన్యను ఆ నదిలో వేస్తాము. అనగా నది ముఖ ద్వారములో వేస్తాము అని తెలిపారు. హ॥జ్రత్ అమర్‌రజి వారితో ఇస్లాంలో ఇలాంటి ఏ ఆచారము లేదు. నిశ్చయముగా ఇస్లాం ఇలాంటి గత ఆచారాలను రూపుమాపుతుంది అని తెలిపారు.

ఫలితముగా వారు మౌనంగానే ఉండిపోయారు. చివరికి నైలు నది ఎండిపోయింది. నైలు నది ఆ రోజులలో ఏ మాత్రం ప్రహించడం లేదు. ప్రజలు తమ ప్రాంతాలను వదిలివేయాలని నిశ్చయించుకున్నారు. హ॥జ్రత్ అమర్ రజి ఈ పరిస్థితులను చూసి హ॥జ్రత్ ఉమర్ రజికు ఒక లేఖ వ్రాసారు. హ॥జ్రత్ ఉమర్ రజి హ॥జ్రత్ అమర్ రజికు సమాధానంను పంపారు. మీరు చెప్పనది నిశ్చయముగా సత్యమే. నిశ్చయముగా ఇస్లాం అలాంటి గత దురాచారాలన్నింటిని రూపు మాపుతుంది. వారు రజి ఆ లేఖలో ఒక చిన్న చిట్టిని వ్రాసి పంపారు. దానిని గూర్చి హ॥జ్రత్ ఉ మర్ రజి హ॥జ్రత్ అమర్ రజికు ఈ విధముగా వ్రాసారు. నీకు వ్రాసిన లేఖలో ఒక చిట్టిని కూడ పంపిస్తున్నాను. నీవు దానిని నైలు నదిలో వేయుము. హ॥జ్రత్ ఉమర్ రజి లేఖ హ॥జ్రత్ అమర్ రజికు చేరిన పిదప వారు ఆ చిట్టిని తిసి చూశారు. అందులో ఈ విధముగా వ్రాసి ఉన్నది. అల్లాహ్ దాసుడు ఉమర్ బిన్ ఖత్తాబ్ అమీరుల్ మోమినీన్ తరువున ఈజిప్ట్‌లో ప్రవహిస్తున్న నైలు నదికి వ్రాయునదేమనగా, అమ్మా బాఅద్, ఒకవేళ నీవు నీ స్వంతముగా ప్రవహిస్తున్నచో ఇక ముందు కూడ ప్రవహించకుము. ఒకవేళ అల్లాహ్ తాలా నిన్ను ప్రవహిపంజేస్తున్నచో నేను ఏకేశ్వరుడైన అల్లాహ్‌తో దుఆ చేయుచున్నాను. అతడే నిన్ను ప్రవహింపజేయును. హ॥జ్రత్ అమర్ రజి ఆ చిట్టిని క్రైస్తవుల పండుగకు ఒక రోజు ముందు నైలు నదిలో వేశారు. ఉదయం వేళ వరకు అల్లాహ్ తాలా 16 గజాల ఎత్తులో నైలు నదిని ప్రవహింపజేశాడు. అలా అల్లాహ్ తాలా ఈజిప్ట్ ప్రజల ఆ దురాచారమును అక్కడితోనే అంతమొందించాడు.

(తారీఖుల్ ఖులఫా జలాలోద్దీన్ సుయోతి, ఉమర్ బిన్ ఖత్తాబ్, పుట 100, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1999).

అనేక మంది చరిత్ర కారులు ఈ దురాచారమునుగూర్చి పేర్కొన్నారు. దానిని బలపరిచారు. కాని ముహమ్మద్ హుస్సైన్ హైకల్ మాత్రం హ॥జ్రత్ ఉమర్ రజి జీవిత చరిత్రలో ఈ దురాచారము ఏదియు లేదని ఖండించారు. (సయ్యిదినా హ॥జ్రత్ ఉమర్ ఫారూఖే ఆజం, రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం పుట 673, ఇస్లామీయ కుతుబ్ ఖాన లాహోర్) మొత్తానికి ఇదొక ఘటన.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz